మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

44th వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 31-01-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 121 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రాజ్‌ఘాట్‌లో బాపూ సమాధి వద్ద రాష్ట్రపతి, ప్రధాని నివాళి



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ మహాత్మా గాంధీకి నివాళి అర్పించారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద గాంధీ వర్ధంతి నేపథ్యంలో ప్రధాని మోదీ ఇవాళ పుష్పాలతో నివాళులు అర్పించారు.

అంతకుముందు ఆయన తన ట్విట్టర్‌లో బాపు పుణ్య తిథి సందర్భంగా నివాళి అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలు లక్షలాది మందికి ప్రేరణగా నిలుస్తున్నాయన్నారు.

అమరుల దినోత్సవం రోజున దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన వారి త్యాగాలను గుర్తుచేసుకుంటామన్నారు. రాజ్‌ఘాట్ వద్ద రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపాధ్యక్షుడు ఎం వెంకయ్యనాయుడు కూడా ఇవాళ బాపూజీ సమాధికి నివాళి అర్పించారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ కూడా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు

## రాష్ట్రపతి చేతుల మీదుగా పల్స్ పోలియో ప్రారంభం

### పోలియోరహిత దేశంగా పదేళ్లు పూర్తి చేసుకున్న భారత్



దిల్లీ: ఆదివారం నుంచి మూడు రోజుల ( జనవరి 31- ఫిబ్రవరి 2 ) పాటు దేశవ్యాప్తంగా పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ శనివారం రాష్ట్రపతిభవన్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జనవరి 17న నిర్వహించాలని కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది. కానీ కరోనా వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం కారణంగా దీన్ని వాయిదా వేశారు. భారత్‌లో 2011లో చివరిగా గుజరాత్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో పోలియో కేసులు నమోదయ్యాయి. 2014లో ప్రపంచారోగ్య సంస్థ భారత్‌ను పోలియోరహిత దేశంగా ప్రకటించింది.


ఆదివారం నుంచి ప్రారంభమయ్యే పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి కేంద్రం పలు సూచనలు చేసింది. పోలియో చుక్కలు అందించే కేంద్రాల్లో తప్పనిసరిగా కొవిడ్ నిబంధనలు పాటించేలా ఆరోగ్య కార్యకర్తలు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులతో పాటు వృద్దులు పోలియో కేంద్రాలకు రాకూడదని సూచించారు. సాధారణంగా ఈ కార్యక్రమాన్ని సంవత్సరానికి రెండు సార్లు

తరువాయి 2లో..

## మా ప్రభుత్వం ఫోన్‌కాల్ దూరంలోనే

### ప్రధాని నరేంద్ర మోదీ

### రైతులతో చర్చలకు సిద్ధంగానే ఉన్నట్లు వెల్లడి



దిల్లీ: వ్యవసాయ చట్టాలను ఏడాదిన్నర పాటు నిలిపివేసే ప్రతిపాదనకు ఇప్పటికీ కేంద్రం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్‌లో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి ముందు సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ప్రధాని ప్రభుత్వ వైఖరిని వెల్లడించారు. రైతు సంఘాలతో చర్చలకు కేంద్రం ఇప్పటికీ సిద్ధంగానే ఉందని వెల్లడించారు.

'కేంద్రం రైతుల సమస్యను పెద్ద మనసుతో పరిశీలిస్తోందని ప్రధాని అఖిల పక్ష సమావేశంలో హామీ ఇచ్చారు. జనవరి 22న వ్యవసాయ శాఖ మంత్రి చేసిన ప్రతిపాదనకు కేంద్రం ఇప్పటికీ కట్టుబడి ఉంది. తోమర్ జీ మీతో చర్చించడానికి ఫోన్ కాల్ దూరంలో ఉంటారనే విషయాన్ని ఈ సమావేశంలో ప్రధాని మరోసారి గుర్తు చేశారు' అని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి ట్వీట్ చేశారు.

రైతులు, కేంద్రం మధ్య తొమ్మిది దఫాలుగా జరిగిన చర్చలు విఫలం కావడంతో.. ఏడాదిన్నర పాటు చట్టాలను నిలిపివేసే ప్రతిపాదనను కేంద్రం అన్నదాతల ముందు ఉంచింది. రైతులు మాత్రం ఆ ప్రతిపాదనను తిరస్కరించారు. ఆ మూడు సాగు చట్టాలను రద్దు చేయాలని పట్టుబట్టారు.

తరువాయి 2లో..

## ధర్మపరిరక్షణ శంఖారావం

### సమితి చేస్తున్న ధార్మిక పరిరక్షణ మహోద్యమానికి అన్నివిధాలుగా మా ఆశీస్సులు ఉంటాయి : శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీయ స్వామి



*విలేకర్లతో మాట్లాడుతున్న శ్రీశ్రీశ్రీ జగద్గురువు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీయ స్వామి*

విశాఖపట్నం : హైందవ ధర్మానికి ఆలయాలే పునాదులు. సనాతన సంస్కృతికి ఊపిరులూదింది కూడా ఆలయాలే. తరతరాలుగా ఆలయాలు సమున్నత ధార్మిక కేంద్రాలుగా వెలుగొందుతూ సమాజాన్ని సవ్యమైన మార్గంలో నడిపించే గురుతర బాధ్యతను తమకు తాముగా భుజానికెత్తుకుని పనిచేస్తున్నాయి. కానీ ప్రస్తుత సమయం ఇందుకు

తరువాయి 8లో..

## మహాత్ముడికి సీఎం వైఎస్ జగన్ నివాళి




తాడేపల్లి: సీఎం క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో..

తరువాయి 2లో..

## ఏపీకి తక్షణమే ప్రత్యేక హోదా ప్రకటించాలి

### అఖిలపక్ష సమావేశంలో కేంద్రానికి వి.విజయసాయి రెడ్డి విజ్ఞప్తి



న్యూఢిల్లీ : కరోనా నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ప్రకటించాలని వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి.విజయసాయి రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శనివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన వర్చువల్ విధానంలో ఏర్పాటైన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయింది.

దీనికి కరోనా మహమ్మారి ప్రభావం కూడా తోడు కావడంతో మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందని ఆయన వివరించారు. ప్రత్యేక హోదా కల్పించే అధికారాన్ని 15వ ఆర్థిక సంఘం కేంద్ర ప్రభుత్వం విచక్షణకు వదిలిపెట్టినందున తక్షణమే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలని

తరువాయి 2లో..

## ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా గీతం

### పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో గీతం అధ్యక్షుడు శ్రీభరత్




విశాఖపట్నం : రానున్న దశాబ్దాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయాన్ని ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలపడానికి వ్యూహాత్మకంగా కృషి చేస్తున్నామని దీనికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పూర్వవిద్యార్థుల సూచనలు పరిగణలోకి తీసుకుంటున్నామని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. గత 40 సంవత్సరాలలో గీతంలో విద్యాభ్యాసం పూర్తి చేసి దేశ విదేశాలలో స్థిరపడ్డ పూర్వ విద్యార్థును ఒకే వేధికపైకి తెస్తు నిర్వహిస్తున్న గీతం హోమ్ కమింగ్ 2.0 కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయంగా మారడానికి జరిగే కృషిలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ జాతీయ ర్యాంకింగ్ లను మెరుగు పరుచుకుంటూ గీతం దేశంలోని అత్యుత్తమ విద్యాసంస్థలలో ఒకటిగా నిలిచిందన్నారు. కరోనా వంటి క్లిష్ట సమయంలో అంతర్జాతీయ సంసథలతో కలిసి ఆన్ లైన్ విద్యలో విప్లవాత్మక మార్పులు తెచ్చామన్నారు. ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయాలలో ఒకటిగా దేశం గర్వించ తగ్గ స్థానంలో నిలవడానికి కృషి చేస్తున్నామన్నారు. అంతకు ముందు గీతం వైద్యకళాశాల ఆవరణ లోని ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలను గీతం మేనేజ్ మెంట్ కళాశాల డీన్ ప్రొఫెసర్ వై.గౌతమరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

వర్చువల్ విధానంలో వివిధ దేశాలలో గల పూర్వ విద్యార్థులు వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. మ్నొదటి రోజు ప్రఖ్యాత వీణ విద్వాంసుడు ఫణి నారాయణ కచేరీ అలరించింది. ఈయనకు మూర్తి పిల్లన గ్రోవి తో సహకారం అందించారు.






Star Facilities with Economic Price
@999/-



Centrally located
with good hospitality

- 32 " LED TV with USB drive
- E-Safe Locker
- Coffee / Tea Maker
- WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Lift facility
- Standby Generator
- Complimentary Mineral Water Bottle

Hotel VB Grand

9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers,
Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

# కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల కంట్రోల్ రూమ్

## కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు : 08942 240605, 08942 240606

శ్రీకాకుళం : పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాధులను స్వీకరించుటకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జె నివాస్ తెలిపారు. ఈ మేరకు శని వారం ఒక ప్రకటన జారీ చేస్తూ రేయింబవళ్ళు పని చేసే కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించామన్నారు. కంట్రోల్ రూమ్ లో సిబ్బంది మూడు షిప్టులలో పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ఫిర్యాధులను 08942 240605, 08942 240606 ఫోన్ నంబర్లకు తెలియజేయవచ్చని సూచించారు. కంట్రోల్ రూమ్ లో ఉదయం 6 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పి.జగ్గారావు (8790446164), కె.భరద్వాజ చౌదరి (9550311645)., మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఎస్.రమేష్ (9100314196), జె.గోపా (9440968844)., రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎన్.అఖిల్ (7989788135), ఎన్.లోహిత్ కుమార్ (8341569944) విధుల్లో ఉంటారని ఆయన తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాధులను స్వీకరించి వాటిని రిజిస్టర్ లో నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించినట్లు ఆయన చెప్పారు. ఫిర్యాధుల తక్షణ పరిష్కారానికి సంబంధిత తహశీల్దార్, ఎంపిడిఓ, ఎం.సి.సి , ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర బృందాలకు సమాచారం అందించాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు.

# మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ



శ్రీకాకుళం : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం 10.30 గంటలకు స్థానిక తహాశీల్దార్ కార్యాలయం లో కలెక్టర్ జె. నివాస్ మహాత్మా గాంధీ విగ్రాహవిష్కరణ చేసి పూలమాలలు వేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గాంధీజీ అశయాలు అనుగుణంగా నడుచుకోవాలనిఅన్నారు. ఎస్పీ అమిత్ బర్దార్ తో కలసి మొక్కలు నాటారు.ఎమ్మార్వో ప్రసాద్ డిప్యూటీ తెహాశీల్దార్ సతీష్, ఇతర అధికారులు విగ్రహ దాత పీవీఎస్ రామ్మోహన్ ను , శిల్పి దివిలి అప్పారావును శాలువ కప్పి ఇద్దరిని కలెక్టర్,ఎస్పీ సన్మానించారు.

## ఇడబ్ల్యుఎస్ లో 5శాతం కాపులకు రిజర్వేషన్ అమలు పరచాలి



గాజువాక : హైదరాబాద్ లో యువకాపునాడు జాతీయ అధ్యక్షులు గంధం.కరుణాకర్ నాయుడు ఆద్వర్యంలో శనివారం జరిగిన జాతీయ స్థాయి కాపునాయకుల సమావేశంలో ఆంధ్రరాష్ట్ర సెక్రటరీ డా.కరణంరెడ్డి.నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ వచ్చే నెల ఫిభ్రవరిలో విశాఖపట్నం లో జాతీయ స్థాయి యువకాపునాడు ఆత్మీయ సమావేశం నిర్వహిస్తామని ఆ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుండి ముఖ్యనాయకులు పాల్గొని కేంద్రప్రభుత్వం ప్రకటించిన ఇ డబ్ల్యు ఎస్ (ఇ బి సి )10% కోటా లో కాపు, తెలగ, బలిజ,మున్నూరు కాపు, ఒంటరి , తూర్పు కాపులకు 5% రిజర్వేషన్లు కల్పించాలని తీర్మాణం చేస్తామని అన్నారు. ఈ తీర్మానాన్ని, కేంధ్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెల్లి వెనుకబడ్డ కాపులకు న్యాయం చేకూరేలా ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు.

## పోర్ట్ పూల్ కళాసీ కార్మికులకు వేతనాలు పెంచాలని చైర్మెన్ ను కోరిన గౌతమ్ రెడ్డి



కంచరపాలెం : విశాఖ పట్నం పోర్ట్ లో పనిచేస్తున్న పూల్ కలాసి కార్మికులకు జీతాలు పెంచాలని లివై ఎస్ ఆర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్య క్షులు డాక్టర్ పూనూరు గౌతమ్ రెడ్డిలి పోర్ట్ ఛైర్మెన్ రామ్మోహన్ రావుని, సె క్ర టరీ వేణుగోపాల్ ని కోరారు. శనివారం ఉదయం పోర్ట్ వై ఎస్ ఆర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు డి యన్ రెడ్డి అధ్వర్యంలో పోర్ట్ చైర్మన్ ను గౌతమ్ రెడ్డి, వై ఎస్ ఆర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎన్. రాజారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ఆయనను కార్మికులకు జీతాలు పెంచాలని కోరారు, కార్మికుల కు ప్రస్తుతం ఇచ్చే జీతాలు ఏమాత్రం సరి పోవని అందువలన వెంటనే జీతాలు పెంచాలని కోరారు. ఈ కార్య క్రమం లో వై ఎస్ ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా ఆద్యక్షులు బద్రి నాథ్, మరియు పోర్ట్ వై ఎస్ ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## లారీ ఢీ కొని ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు...



కంచరపాలెం : విశాఖ తాటిచెట్లపాలెం కూడలి జాతీయ రహదారి వద్ద శనివారం జరిగిన రోడ్ ప్రమాదంలో ద్విచక్ర వాహన దారునికి తీవ్ర గాయలయ్యాయి. ఘటనకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి . తాటిచెట్లపాలెం కూడలి కంచరపాలెం వైపుగ వెళతున్న ప్రధాన రహదారి పై ద్విచక్ర వహనంపై వెళ్తున్న నాగేశ్వరరావు మలుపు తిప్పుతున్న క్రమంలో వెనుకనుండి వస్తున్న లారీ అతడి కాళ్ళపై లారీ చక్రం దూసూకు పోవటంతో అతడి కుడి కాళ్ళు పూర్తిగా నుజ్జయింది. విశయం తెలుసుకున్న కంచరపాలెం ట్రాఫిక్ ఎస్.ఐ శ్రీనివాష్ ఘటన స్థలానికి చేరుకుని 108 సహయంతో క్షతగ్రాత్తుంని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరిలించారు. ప్రమాదానికి కారణమైన లారీ ని కంచరపాలెం పోలీసు స్టేషన్ కు తరిలించారు .

## వ్యాన్ ఢీ కొని వృద్ధునికి తీవ్ర గాయాలు ...



కంచరపాలెం : అక్కయపాలెం ప్రధాన రహదారి వద్ద శనివారం మద్యాహ్నం వ్యాన్ డీ కొని పాదచారునికి తీవ్ర గాయాలయ్యాయి .

ఘటనకు సంబందించి పోర్త్ టౌన్ కానిస్టేబులు హుస్సేన్ తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి . శనివారం మద్యాహ్నం సుమారు 1 :30 గంటలకు దొండపర్తి ప్రధాన రహదారి మీదుగా జాతీయ రహదారి వైపు వెళ్తున్న క్రమంలో అక్కయపాలెం మహరాణి పార్లర్ కూడలి వద్దకి వచ్చే సరికి వ్యాన్ నడుపుతున్న డ్రైవర్ రేవళ్ల పెద్ద రాజు ( 38 ) అస్వస్తతకు గురయ్యాడు . ఈక్రమంలో వ్యాన్ అదుపు తప్పి స్థానికంగా బిక్షాటన చేస్తున్న కె .గౌరీష్ ( 62 ) కాళ్ళపై నుండి వ్యాన్ దుసుకుపోయి సమీప అమ్మవారి ఆలయం వద్ద నున్న చెట్టుకి డీ కొని ఆగిపోయింది .

ఈప్రమాదంలో కె .గౌరీష్ ( 62 ) రెండు కాళ్ళకి తీవ్ర గాయాలు కావటంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి పోలీసు లు కేసు నమోదు చేసారు.

# కరోనాతో థైరాయడ్ సమస్యలు

సాగర్‌నగర్: కరోనా వైరస్ సోకిన వారు థైరాయడ్ సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖకు అనుంబంధంగా గల నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ బయ్రొకెమిస్టీ విభాగం పరిశోధకుడు డాక్టర్ అతీంద్రకుమార్ పాండే సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బయ్రొకెమిస్టీ విభాగం కోవిడ్19 పై నిర్వహిస్తున్న అంతర్జాతీయ వెబ్నార్ లో శనివారం ఆయన ప్రసంగించారు. బలహీనమైన వ్యాధి నిరొధక శక్తి కలిగిన వారు అంటువ్యాధుల పట్ల జాగరూకతతో వుండాలన్నారు. న్యూఢిల్లీ లోని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ జెనెటిక్ ఇంజనీరింగ్ బయ్రొ ఇన్ఫర్మేటిక్స్ గ్రూప్ పరిశోధకుడు డాక్టర్ దినేష్ గుప్తా బయ్రొ ఇన్ఫర్మేటిక్స్ ఆధారంగా కోవిడ్ వైరస్ పై జరుపుతున్న అధ్యయ నాలు వివరించారు. ఇండోర్ బయ్రొటెక్నాలజీస్ ఎక్సిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్. బాలసుబ్రమణ్యన్ అమెరికాలోని అబ్బట్ డయాగ్నస్టిక్స్ డివిజన్ శాస్తవేత్త డాక్టర్ కె.శ్రీదేవి, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎస్.శ్రీకృష్ణ , సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ సురేఖ, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ రేఛల్ పాల్గొని ప్రసంగించ్చారు.

## ఘనంగా సత్య దేవునికి జన్మనక్షత్ర పూజలు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా శనివారం శ్రీ స్వామివారికి, అమ్మవారికి జన్మనక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు.ఉదయం వేకువజామున రెండు గంటలకు శ్రీ స్వామి, అమ్మవార్లను సుప్రభాతసేవతో మేల్కొలిపి అభ్యంగస్నానమాచరింప జేసారు.అనంతరం పంచామృత అభిషేకాలు నిర్వహించారు.అనంతరం శ్రీ స్వామి,అమ్మవార్ల మూలవిరాట్ లకు నూతన పట్టు వస్త్రాలు ధరింపజేసి శాస్త్రోక్తంగా మహాన్యాసం పూర్వక రుద్రాభిషేకాలు చేపట్టారు.ఈ సందర్భంగా స్వామి,అమ్మవార్లను ఆలయ ప్రాంగణం వివిధ సుగంధభరిత పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు.ఉదయం 10 గంటలకు ఆయుష్ హెూమం ను చేపట్టారు.హెూమ కార్యక్రమాలను ముత్య.సత్యనారాయణ, చామర్తి.కన్నబాబు మరియు వేద పండితులు నిర్వహించారు.అనంతరం 11గంటలకు పూర్ణహుతి గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు,ఏఈవో కర్ర.శ్రీనివాస్, సూపరింటెండెంట్ లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపీకి తక్షణమే ప్రత్యేక హెూదా ప్రకటించాలి

ఆయన కోరారు.

**జాతీయ ప్రాజెక్ట్‌గా నదుల అనుసంధానం:** కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధాన్ని జాతీయ ప్రాజెక్ట్‌గా చేపట్టాలని విజయసాయి రెడ్డి విజ్ఞప్తి చేశారు. తద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి నదులలోని నీటి ప్రవాహాన్ని టెలిమెట్రీ సాయంతో పరిశీలిస్తుండాలి. ఆయా రాష్ట్రాల భౌగోళిక విస్తీర్ణత ప్రాతిపదికన నీటి పంపకాలు జరగాలని కోరారు. నదుల అనుసంధానం కోసం పెద్ద ఎత్తున అవసరమయ్యే నిధులను కేంద్ర ప్రభుత్వమే సమకూర్చాలని అన్నారు.

**హైకోర్టును కర్నూలుకు తరలించాలి:** వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సమతులాభివృద్ధిని ఆశిస్తూ మూడు రాజధానుల ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం ప్రకారం కర్నూలును న్యాయ రాజధానిగా ఎంపిక చేసిన సంగతిని ఆయన సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టును కర్నూలుకు తరలించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని విజయసాయి రెడ్డి కోరారు.

**విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్:** ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ చట్టం ప్రకారం విశాఖపట్నం కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు కావలసి ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం విశాఖ కేంద్రంగా ఉన్న వాల్తేరు డివిజన్‌ను యధావిధిగా కొనసాగిస్తూనే ప్రత్యేక రైల్వే

జోన్ ఏర్పాటు చేయాలని కోరారు. రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియ మొదలై రెండేళ్ళు కావస్తున్నా ఇంకా అది ఒక కొలిక్కి రాకుండా కాలయాపన జరుగుతుండటాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు.

**మహిళా రిజర్వేషన్లు:** పార్లమెంట్ ఉభయ సభలతోపాటు రాష్ట్రాల అసెంబ్లీలు, కౌన్సిళ్ళలోను, నామినేటెడ్ పదవులలోను మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం సవరించిన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని విజయసాయి రెడ్డి కోరారు. ప్రస్తుతం పార్లమెంట్‌లోని మొత్తం సభ్యులలో మహిళలు కేవలం 13 శాతం మాత్రమే ఉన్న విషయాన్ని ఆయన సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమాజంలో మహిళలకు సమప్రాధాన్యత కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీలలో 50 శాతం స్థానాలను మహిళలకు రిజర్వ్ చేస్తూ చట్టం తీసుకువచ్చినట్లు తెలిపారు.

**వ్యవసాయ రంగ సమస్యలు:** వ్యవసాయ ఉత్పత్తులన్నింటికీ గిట్టుబాటు ధర చెల్లించాలి. వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం సేకరించినా, ప్రైవేట్ సంస్థలు సేకరించినా రైతు గిట్టుబాటు ధర పొందే హక్కును చట్టబద్ధం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్, జాతీయ షెడ్యూల్డు కులాల కమిషన్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ మాదిరిగానే రైతుల కోసం జాతీయ రైతు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రాంతీయ పార్టీలకు తగినంత సమయం ఇవ్వాలి:** ప్రాంతీయ, అంతర్ రాష్ట్ర సమస్యలను యావత్ దేశం దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా పార్లమెంట్ చర్చల్లో ప్రాంతీయ పార్టీలకు మరింత ఎక్కువ సమయం కేటాయించాలని కోరారు. పార్లమెంట్‌లో నాలుగవ అతి పెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ఉభయసభల్లో పార్టీ ఎంపీలకు కేటాయిస్తున్న సమయం సంతృప్తికరంగా లేదని అన్నారు.

**దేవాలయాలపై దాడుల వెనుక తెలుగుదేశం హస్తం:**

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా జరిగిన దేవాలయాలలో విగ్రహాల ధ్వంసం వెనుక తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నట్లుగా సీసీటీవీ ఫుటేజ్ సాక్ష్యం ద్వారా వెల్లడైందని అన్నారు. దేవాలయాలు, ప్రార్ధనా మందిరాలపై దాడులపై ఏమాత్రం ఉపేక్షించడానికి వీలులేకుండా జాతీయ స్థాయిలో ఒక విధానం రూపొందించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రార్ధనా స్థలాల్లో జరిగే నేరాలకు విధించే శిక్షను 2 ఏళ్ళ నుంచి 20 ఏళ్ళకు పెంచుతూ ఐపీసీని సవరించాలని కోరారు.

**రేప్ దోషులను శిక్షించేందుకు కఠిన చట్టాలు:**

మహిళలపై జరిగే అత్యాచారాలు, అఘాయిత్యాలకు సంబంధించిన కేసులను త్వరితగతిన

పరిష్కరించడానికి వీలుగా ఐపీసీ, సీఆర్‌పీసీలను సవరించాల్సి తక్షణ ఆవశ్యకత ఉందని విజయసాయి రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన దిశ చట్టం ఇలాంటి కేసులను 21 రోజుల్లో పరిష్కరించే వీలు కల్పిస్తుందని ఆయన వివరించారు. రేప్ కేసులలో శిక్ష పడిన దోషులకు పెరోల్ ఇవ్వకుండా చట్టాలను కఠినతరం చేయాలని అన్నారు.

**విశాఖపట్నంలో జాతీయ విశ్వవిద్యాలయాలు:**

విశాఖపట్నం త్వరలో ఎగ్జిక్యూటివ్ రాజధాని కాబోతున్న నేపథ్యంలో రాష్ట్రీయ రక్షా యూనివర్శిటీ, నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్శిటీ బిల్లుల కింద జాతీయ ప్రాధాన్యత కలిగిన విశ్వవిద్యాలయాను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా పల్స్ పోలియో ప్రారంభం

నిర్వహిస్తారు. అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి ఐదేళ్ల లోపు వారికి ఈ పోలియో చుక్కలు వేస్తారు.

హైదరాబాద్‌లో ఫిబ్రవరి 3 వరకు..

రేపు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి వైద్యారోగ్య శాఖ అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 38,31,907 మంది ఐదేళ్ల లోపు చిన్నారులు ఉండగా.. 23,331 కేంద్రాల్లో పోలియో చుక్కల కార్యక్రమం జరుగుతుందని అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఈ కార్యక్రమం జరగనుంది. అయితే హైదరాబాద్‌లో మాత్రం ఫిబ్రవరి 3 వరకు జరగనున్నట్లు అధికారులు తెలిపారు.

## మా ప్రభుత్వం ఫోన్‌కాల్ దూరంలోనే

దఫా చర్చలు కూడా విఫలం కావడంతో..'బంతి మీ కోర్టులోనే ఉంది. చట్టాలు రద్దు మినహా..మేము సూచించినదానికంటే మెరుగైన ఆలోచన ఉంటే చెప్పాలి' అని వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ రైతు సంఘాలకు సూచించారు. చట్టాల రద్దుకే పట్టుబట్టిన రైతులు.. గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీ ఉద్రిక్తంగా మారిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఎర్రకోట దగ్గర నిరసనలు వ్యక్తం చేయడంపై కేంద్రం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోవైపు, సాగు చట్టాలపై కేంద్రం వైఖరిని నిరసిస్తూ.. పార్లమెంట్ ఉభయసభల ప్రారంభ సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగాన్ని విపక్షాలు బహిష్కరించాయి. ప్రస్తుతం దిల్లీ శివారుల్లో రైతుల నిరసన కొనసాగుతోంది.

## మా ప్రభుత్వం ఫోన్‌కాల్ దూరంలోనే

పట్టుబట్టారు. చివరి దఫా చర్చలు కూడా విఫలం కావడంతో..'బంతి మీ కోర్టులోనే ఉంది. చట్టాలు రద్దు మినహా..మేము సూచించినదానికంటే మెరుగైన ఆలోచన ఉంటే చెప్పాలి' అని వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ రైతు సంఘాలకు సూచించారు. చట్టాల రద్దుకే ంపట్టుబట్టిన రైతులు.. గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీ ఉద్రిక్తంగా మారిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఎర్రకోట దగ్గర నిరసనలు వ్యక్తం చేయడంపై కేంద్రం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోవైపు, సాగు చట్టాలపై కేంద్రం వైఖరిని నిరసిస్తూ.. పార్లమెంట్ ఉభయసభల ప్రారంభ సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగాన్ని విపక్షాలు బహిష్కరించాయి. ప్రస్తుతం దిల్లీ శివారుల్లో రైతుల నిరసన కొనసాగుతోంది.

## మహాత్ముడికి సీఎం వైఎస్ జగన్ నివాళి

తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, లేళ్ల అప్పిరెడ్డి నివాళులర్పించారు.

## తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మాజీమంత్రి శ్రావణ్ కుమార్



పాడేరు : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీ నాయకులతో సమావేశమై ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల గెలుపుకు అందరూ కార్యకర్తలు కృషి చెయ్యాలని ప్రతి ఒక్కరూ కలసికట్టుగా ముందుకు వెళ్లాలని గిరిజన ప్రాంతంలో ప్రభుత్వం అభివృద్ధి చేసింది ఎమి లేదని రాబోయే కాలంలో ప్రభుత్వం పై ప్రజపోరాటాలు పెరుగుతాయని వైసీపీ ప్రభుత్వం మీద పూర్తి వ్యతిరకం ఉందని స్థానిక ఎన్నికల్లో తెలుగదేశం గెలుపు ఖాయమని ఆ దిశగా కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ దిశానిర్దేశం చేశారు తెలుగుదేశం పార్టీ నాయకులు గెలుపే ధ్యేయంగా పని చేయాలని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను వెంటనే అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ తో పాటు సాగర సుబ్బారావు కూడా వెంకటరావు ప్రేమకరారావు పాండురంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

### కంటుభుక్త రామానాయుడు ఆధ్వర్యంలో

# మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం



విశాఖపట్నం : ఆనందపురం పూల మార్కెట్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ భీమిలి నియోజక వర్గం కోఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు ఆధ్వర్యంలో విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతీయులందరూ ఆదరించే ఒక గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు అని అన్నారు. ఆ మహాత్ముడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని తెలిపారు. సత్యాగ్రహమూ, అహింస పాటించడానికి ఎంతో ధైర్యము కావాలని బోధించారని, మహాత్ముడనీ, జాతిపితగా పేరెన్నిక గన్న అతను ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడని అన్నారు. గాంధీజీ ఎప్పటికి మన మనస్సులలో చిరస్మరణీయుడుగా నిలిచి ఉంటారని తెలుపుతూ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో...

ఆనందపురం బీజేపీ మండల అధ్యక్షులు మీసాల రాము నాయుడు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జగపతి రాజా బహదూర్, బోగాది స్వామినాయుడు, సురేష్ బాబు, కొప్పిశెట్టి శంకర్‌రావు, లలిత, ఉప్పాడ అప్పారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీలు సమాజంలో ముందడుగు వేయాలి



విశాఖపట్నం : రోటరీలు సమాజంలో ముందడుగు వేయాలని రోటరీ జిల్లా 3020 గవర్నర్ రోటేరియన్ ఎమ్.సతీష్ బాబు అన్నారు. రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ వారి ఆదర్శప్రాయమైన సేవా కార్యకలాపాలను ప్రశంసించారు. రోటరీ గవర్నర్ విశాఖ పోర్ట్ సిటీకి క్లబ్ అధికారిక పర్యటనలో భాగంగా బిఎన్ఆర్ కాలనీ అరిలోవ లో గ్రంథాలయం ను ఆయన ప్రారంభించారు. వివేకానంద సమస్థ ఓల్డ్ పోస్టాఫీసు వద్ద ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించి, విశాఖ పట్నంలో జగదాంబ సెంటర్ శానిటరీ నాప్‌కిన్ మెషీన్‌ను, మహారాణిపేట లోని సంపూర్ణ ఇంటి వద్ద అందజేశారు. ఈ సేవా కార్య క్రమాలన్నీ రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ వారి సిల్వర్ జూబ్లీ సంవత్సరాన్ని పురస్క రించుకొని కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు విశాఖ పోర్ట్ సిటీ అధ్యక్షుడు కెప్టెన్ ఆర్ఎస్ కాళిప్రసాద్ మాట్లాడుతూ క్లబ్ అవసరమైన వారికి అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని, రోటరీ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను అతి త్వరలో ప్రారంభించబోతున్నామని చెప్పారు. పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ పిఎల్ కె మూర్తి, రోటారియన్స్ హమీదా?న్, జిఎస్ రాజు, డి వి వర్మ, ఫిలిప్ తిమోతి, విఠల్ ప్రసాద్, రాంబాబు, శశి జైస్వాల్, మారుతి, గోపాల్ మరియు విష్ణు, ఇందిరా వడ్లమణి మరియు వీరబద్రరావు రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**మహత్మగాంధీ 74వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న 90వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి చుక్కాప్రసాద్ రెడ్డి**

# అచ్యుతాపురం సర్పంచ్ అభ్యర్థిగా కూండ్రపు విమలకుమారి



అచ్యుతాపురం : స్థానిక సంస్థల ఎన్నికలకు సర్పంచ్, వార్డు మెంబర్ ల అభ్యర్థులకు శని వారం అట్టహాసంగా నామి నేషన్ వేశారు. మండల కేంద్ర మైన అచ్యుతాపురం సర్పంచ్ అభ్యర్థిగా వైసిపి నాయకులు కూండ్రపు వెంకునాయుడు సతీ మణి కూండ్రపు విమల కుమారి తమ మద్దతుదారులతో భారీ ఊరేగింపుగా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు

# అన్నం ఉడక లేదని విద్యార్థుల ఆందోళనకు

## స్పందించిన అధికారులు

**- మధ్యాహ్న భోజన నిర్వాహకులు మార్పు, తక్షణ ఏర్పాటు - విజయభాను వార్తకు స్పందన**



**పిల్లలకు అన్నం వండి వడ్డిస్తున్న స్కూల్ కమిటీ మెంబర్లు, చైర్మన్.**

నర్సీపట్నం : అన్నం ఉడక లేదంటూ పప్పు ఉడక లేదంటూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన విజయభాను పత్రికలో రావడంతో జిల్లా స్థాయి అధికారులు స్పందించారు. నిర్వాహకులు వంట చేయడం మార్చేశారు. విశాఖ జిల్లా నర్సీపట్నం మండలం పెద్ద బొడ్డేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇప్పటివరకు మధ్యాహ్న భోజనం పెట్టే నిర్వాహకులను శనివారం నుండి హఠాత్తుగా పాఠశాలలో పని చేయకుండా వెళ్ళిపోయారు. దీంతో స్కూల్ కమిటీ మెంబర్లు చైర్మన్ సంయుక్తంగా చకచకా ఏర్పాట్లు చేసి, నిర్ణీత సమయానికి పిల్లలకు భోజనాన్ని పెట్టారు. సోమవారం నుండి పూర్తిస్థాయి మెనూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లుగా రోజుకు ఒక వెరైటీ చొప్పున పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామన్నారు.

# వాలంటీర్లకు ఆర్పీలకు సోషల్ మీడియాలో భాగస్వామ్యం



గోపాలపట్నం : 91, 92 వార్డుల వాలంటీర్లు ఆర్పీలను వైఎస్ఆర్పీ నాయకులకు కూడ భాగ స్వామ్యం కల్పించారు ఈసంధ ర్భంగా కుమారి కళ్యాణ మండ పంలో ఏర్పాటుచేసిన కార్య క్రమంలో పార్లమెంటరీ నియోజక వర్గ వర్కింగ్ ప్రసిడెంటు బెహరా భాస్కర్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరిని తమ కుటుంబ సభ్యులుగా బావించె ఏకైక ముఖ్యమంత్రి అని కొనియాడారు.పథకాలన్ని ప్రతీ గుమ్మానికి చేరే విధంగా వాలంటీర్లు అంకిత భావంతో పనిచేయాలన్నారు కార్యక్రమంలొ సోషల్ మీడియా విభాగం కిరణ్ రెడ్డి సంతోష్ వార్డు అధ్యక్షులు జి.అప్పల స్వామినాయుడు వర్కింగ్ ప్రసిడెంటు గునిశెట్టి శ్రీనువాసరావు గేదెల మురళీక్రిష్ణ కంపరసత్తిబాబు ఇంకా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుక



గాజువాక : 87 వార్డు కణితిలో జాతిపిత మహాత్మాగాంధీ 73వ వర్ధంతి వేడుక ను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన 87వార్డ్ వైకాపా కార్పొరేటర్ ప్రగడ విజయలక్ష్మి వేణుబాబు ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ప్రగడ విజయ లక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర భారతావని కోసం అలుపెరుగని పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధు మన మహాత్మా గాంధీజీ అని కొనియాడారు. భారత మాత ముద్దుబిడ్డ మహాత్మాగాంధీ అని, ఆయన చూపిన మార్గంలో మనమందరం నడవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, మద్దపు దామోదర్, ప్రగడ శ్రీనివాస్, ఎల్లపు రాము, దుగ్గపు దానప్పలు, గాలి ఆనంద్, ఆడారి శ్రీను,సిరం పాపారావు, కె. పారిపెల్లి, దాసరి అప్పుడు, వడ్లపూడి ఈశ్వర్రావు, కాండ్రేగుల కృష్ణ, బొండ గోవింద్రాజులు, ప్రగడ రాము,గోనపు సన్యాసి నాయుడు, శ్రీరాములు, కె.వి.నారాయణ, కోటి, బుల్లట్ రమణ, సబ్బవరపు ఈశ్వర్రావు, గిరాడ అప్పన్న, పుడి వేణు, పూడి అనద్, గుట్ల శ్రీను, ప్రగడ గోవింద్రజులు, రంజిత్, కె. అప్పలరాజు, ఆర్ ఎస్ రాజు పాల్గొన్నారు.

# మార్చి నాటికి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసే విధంగా కృషి

## జివియంసి కమిషనర్ జి.సృజన



విశాఖపట్నం : గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ వారు, సిఐటిఐఐఎస్ కార్యక్రమంలో భాగముగా ఎంపిక కాబడిన పాఠశాలల అభివృద్ధి కొరకు, ఇప్పటివరకు సేకరించిన ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా ప్రణాళికలను చేస్తున్నారన్న విషయం ఇదివరకే ప్రజలకు తెలియజేయటం జరిగినది. దానికి సంబంధించిన నమూనాలు, అంచనా వ్యయం, ఫిబ్రవరి 2021 నాటికి పూర్తి చేసే విధముగా పిఎంసి వారు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా, పాఠశాలల యొక్క పర్యావరణ మరియు సామాజిక సమీక్షలను చేసి, సమర్పించిన ఎన్విరాన్మెంట్ సోషల్, స్క్రీనింగ్ మరియు ఎన్విరాన్మెంట్, సోషల్ ఇంపాక్ట్ ఎస్సెస్మెంట్ నివేదికలను మరియు ప్రాధమిక నివేదిక కూడా ఎన్‌యుఏ వారి ఆమోదం పొందడం జరిగినది. ఎన్విరాన్మెంట్ సోషల్ మేనేజ్మెంట్ ప్లాన్, మోనిటరింగ్ ఇవాల్యు షన్ మరియు కమ్యూనికేషన్ ఔట్రీచ్ ప్లాన్ నివేదిక ఆమోద ప్రక్రియలో ఉన్నాయి. జివియంసి పాఠశాలలను ప్రైవేట్ పాఠశాల లకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారన్న విషయాన్ని, ప్రజలకు తెలియ జేయటానికి, మరియు జివియంసి పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచ టానికి, వివిధ ప్రచార కార్యక్రమాల కార్యా చరణను వినూత్నంగా సిద్ధం చేస్తున్నారు. పాఠశాలల అభి వృద్ధికి, మార్చి2021 నాటికి టెండర్ల ప్రక్రియను పూర్తిచేసేవిధంగా కృషిచేస్తున్నారు.

# అవంతి క్యాంప్ కార్యాలయంలో గాంధీ వర్ధంతి



భీమునిపట్నం : స్థానిక అవంతి క్యాంప్ కార్యాలయంలో గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ కి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం 2 నిము షాలు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ నాయకులు. సిఇసి మెంబర్.. కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, కె వెంకటరావు, బంక సత్యం, 4.వవార్డు కార్పొరేటర్ అభ్యర్థి దౌలపల్లి కొండబాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి,రాష్ట్ర బి.సి.సెల్ కార్యదర్శి అక్కరమని మంగరాజు, చిల్ల భాస్కరరెడ్డి,మజ్జి.వెంకటరావు, పందిరి విజయ్,,అక్కరమాని చినబాబు, చిల్ల.వెంకటరమణ, బి.ఆర్.బి.నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ జనసేనకు ఒక అవకాశం ఇవ్వాలనుకోవడం ఆనందాయకం

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకులగాంధీ



**మాట్లాడుతున్న లోకులగాంధీ**

కొయ్యూరు : ఏజెన్సీలో ప్రజలు బిజెపి, జనసేనకు ఒక అవకాశం ఇవ్వాలని అనుకోవడం ఆనందదాయకమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకులగాంధీ అన్నారు. శనివారం కొయ్యూరు మండలంలో నగరం, మంప, రేవళ్ల, నిమ్మలపాలెం, కొయ్యూరు, చీడిపాలెం, ఎం.మాకవరం, రావణాపల్లి, రత్నంపేట, కొండగోకిరి, కొత్తపాడి గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా లోకులగాంధీ మాట్లాడుతూ పబ్లిక్ పల్స్ బిజెపి జనసేనకి సాను కూలంగా ఉందన్నారు. ఇంత వరకు కాంగ్రెస్, టీడీపీ, వైసిపి పాలన చూశామని, కేంద్రంలో మోదీ బిజెపి ప్రభుత్వ పనితీరు అద్భుతమని, రాష్ట్రంలో కూడా బిజెపి జనసేనకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలు కోరుకుంటూ ఉండటం చాలా సంతోషకరమన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన పర్యటనలో జెడ్పీటీసీ అభ్యర్థి నూకరాజు, చంద్రరావు, కొర్రు నూకరాజు, శరభయ్య, వీరబాబు, రీమల రామారావు, సాంబెరాజు, సాంబె మంగరాజు, మత్యాల మంగతల్లి, రాజారావు, టి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## దారి చూపిన బాటసారి

గాంధీ గురించి ఆలోచిస్తే అలవోకగా విజ్ఞానవని, వజ్రాల గని గుర్తుకు వచ్చాయి. అంతటి విరాణ్మూర్తి గాంధీజీ. 20వ శతాబ్దంలోనే ఆయన అత్యుత్తమ మానవుడు. మన విజ్ఞతను బట్టి ఆయన చెప్పిన విషయాలను స్వీకరించడమో, పాటించడమో, విని వదిలేయడమో, విభేదించడమో, విద్వేషించడమో ఉంటుంది. ఆయన భారతదేశంలో పుట్టినా.. విశ్వనరుడు!

గాంధీ జన్మదినాన్ని 2007 నుంచి ప్రపంచవ్యాప్తంగా అహింసా దినోత్సవంగా జరుపుకొంటున్నాం. అప్పటికి ఆయన కనుమూసి ఆరు దశాబ్దాలయ్యింది. నిజానికి ఒక్క భారతదేశంలోనే ఆయన గురించి తక్కువ చర్చించడమో, తక్కువ పాటించడమో ఉన్నదేమో. ఆయన జీవితకాలం లో చెప్పిన విషయాలు పూర్తిగా గ్రంథస్థమయ్యాయి. పబ్లికేషన్ డివిజన్ ప్రచురించిన 100 సంపుటాలు 'కంప్లీట్ వర్క్స్ ఆఫ్ మహాత్మాగాంధీ'గా లభ్యమవుతున్నాయి. మొత్తం 50వేల పుటలలో ఆయన ఆలోచనలు మనకు అందుబాటులో ఉన్నాయి.

కొత్త అనుభవం, కొత్త విషయం అందిపుచ్చుకున్న తర్వాత తన అభిప్రాయాన్ని మెరుగుపరుచుకోవడానికి ఆయన ఏనాడూ జంకలేదు. ఒకే విషయం మీద ఆయన ఆలోచనలు చాలా అందుబాటులో ఉన్నప్పుడు వాటిలోని ఇటీవల కాలపు అభిప్రాయాన్నే తన అభిప్రాయంగా పరిగణించాలని కోరిన సహృదయుడు, ఉదారవాది ఆయన! అలాగే గాంధీ భావనల గురించి ఆచరణ గురించి ప్రపంచవ్యాప్తంగా విశ్లేషణలు వస్తున్నాయి. అవి పుస్తకాలుగా కూడా అందుబాటులోకి వస్తున్నాయి. అవి లక్షన్నర పేజీలు ఉండవచ్చునని ఒక అంచనా.

ప్రతి సంవత్సరం లాగానే ఈ రోజు కూడా మనం గాంధీ పుణ్య తిథిని జరుపుకొంటున్నాం. అయితే రోజు రోజుకు ఆయన విలువ మరింత అవసరమైనదిగా మనకు అనుభవమవుతున్నది. మోతీలాల్ కొఠారి పట్టుదల, తోడ్పాటు కారణంగా రిచర్డ్ అటెన్ బరో 1982లో గాంధీ సినిమా నిర్మించాడు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గాంధీ పట్ల కొత్త ఆలోచనలు రేకెత్తించింది. ఇప్పటికీ తమిళ, మలయాళ భాషలలో ఏటా గాంధీ స్వీయ చరిత్ర లక్ష కాపీలకు మించి అమ్ముడుపోతున్నది. గాంధీని అభిమానించేవాళ్లు, గౌరవించేవాళ్లు ప్రచార ఆర్భాటం లేకుండా జీవనం గడుపుతుంటారు. పరిశీలిస్తే తప్ప ఈ ధోరణి మనకు బోధపడదు. ఎందుకంటే గాంధీ చెప్పిన విషయాలు ఎన్నో ఏండ్లుగా మన దేశపు ఆలోచనలకు, విశ్వాసాలకు సాక్ష్యంగా నిలబడిన సూత్రీకరణలు. తను చెప్పినవి హిమాలయాలంత పురాతనమైనవని కూడా గాంధీజీ పలుసార్లు పేర్కొన్నారు. దెబ్బకు దెబ్బ, హింసకు ప్రతిహింస అనేదాన్ని ఈ మానవజాతి దేశకాల పరిమితులను దాటి యుగయుగాలుగా స్వీకరించింది. దీనికి విరుగుడుగా ఆయన సత్యాగ్రహం (సత్యాన్ని గ్రహించడం) సూచించారు. నిజానికి హింసించకపోతే చాలు అనుకుంటే గాంధీజీ ప్రకారం సరిపోదు. మనిషికి సృష్టించే శక్తి లేదు కనుక జీవించే ఏ చిన్న ప్రాణినైనా చంపే అధికారం లేదు. అహింసా విధానాన్ని పాటించాలంటే క్షమ, ఔదార్యం, ఓపిక, పట్టుదల, ధైర్యం ఇలా చాలా మానవీయ గుణాలు కావలసి ఉంటుంది. సత్యాగ్రహం కారణంగా విభేదించే వర్గాలు అన్నీ కూడా అన్నిరకాలుగా మెరుగవడం ఆయన లక్ష్యం.

నైతిక వర్తన అనేది గాంధీజీ చెప్పే సందేశం. కల్ల, కపటం, ప్రచారం, ఆర్భాటం, నంగనాచితనం, దొంగమార్గం.. ఇలాంటి వాటికి నేడు చాలా అందమైన పేర్లు చలామణిలో ఉన్నాయి. ఏ దారిలో అయినా సంపాదించాలి- అది పదవి కావచ్చు, అధికారం కావచ్చు, ఐశ్వర్యం కావచ్చు, ఆనందం కావచ్చు.. ఇదే లక్ష్యం అనే రీతిలో ఈ ప్రపంచం సాగుతున్నది. కనుకనే గాంధీజీ గురించి చర్చించి, స్వీకరించాలంటే అంతరాంతరాలలో మనకు భయం గొలుపుతుంటుంది. ఆయన చెప్పిన అంతఃశ్శుద్ధి ఎవరికి వారు ఆలోచనలో కానీ, ఆచరణలో కానీ, ఇంటిలో కానీ, వీధిలో కానీ పాటిస్తే ఎన్నో అనర్థాలు, భయాందోళనలు, అపనమ్మకాలు పటాపంచలవుతాయి. గాంధీజీ చిత్రపటాన్నో, సిద్ధాంతాలనో పరికిస్తే ఎటువంటి సంక్లిష్టత మనకు కనబడదు. కానీ, పాటించడం చాలా కష్టం. లండన్‌లో వైద్య విద్య చదువుకోవాలని ఆశించి, కుటుంబ సభ్యులు అభ్యంతరం చెప్పారని బారిష్టరు చదువుకున్న వ్యక్తి ఆయన. తండ్రి నాలుగో భార్య సంతానం ఆయన. చదువు పూర్తికాకుండానే తండ్రి మరణించడంతో ఉద్యోగ ప్రయత్నం తప్పనిసరి అయింది.

# గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

### మంత్రి అవంతి శ్రీనివాస్

### విశాఖ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గాంధీ వర్ధంతి



విశాఖపట్నం: వైఎస్సార్‌సీపీ నగర కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్.. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలరాజు, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు వంశీ, మళ్ల విజయ ప్రసాద్, రెహమాన్, కోలా గురువులు పాల్గొన్నారు. మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ, జాతిని ఏక తాటిపైకి తెచ్చిన గొప్ప నేత మహాత్మాగాంధీ అని కొనియాడారు. అహింసా గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు ఆయన సాటి చెప్పారన్నారు. గాంధీజీ ఆశయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చుతున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శమన్నారు. నాలుగు లక్షల మందికి పైగా ఒకేసారి ఉద్యోగాలను సీఎం వైఎస్ జగన్ కల్పించారన్నారు.

# సైన్స్ ప్రయోగశాలను ప్రారంభించిన అదనపు కమిషనర్




విశాఖపట్నం :- మహా విశాఖ నగరపాలక సంస్థ 45వ వార్డు గాంధీగ్రాం లోని జివిఎంసి ఉన్నత పాఠశాలలో కోరమండల్ ఫెర్టిలైజర్స్ వారి ఆర్థిక సహాయంతో నిర్మించిన సైన్స్ ప్రయోగశాలను జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరమండల్ ఫెర్టిలైజర్స్ యాజమాన్యం వారు పాఠశాలలోని సైన్స్ ప్రయోగశాల నిర్మాణం కొరకు రూ.5.35లక్షలు మంజూరు చేసారని, ఆ నిధులతో సైన్స్ ప్రయోగశాలని నెలకొల్పడం జరిగిందని అన్నారు. అందుకు కోరమండల్ ఫెర్టిలైజర్స్ మానవ వనరుల విభాగపు ప్రధాన అధికారి కె. రంగ కుమార్ మరియు ఫైనాన్స్ ప్రధాన అధికారి జె. మహేష్ వారికి అదనపు కమిషనర్ జివిఎంసి కమిషనర్ తరుపున అభినందనలు తెలిపారు. ఈ సందర్భంలో కోరమండల్ ఫెర్టిలైజర్స్ మానవ వనరుల విభాగపు ప్రధాన అధికారి కె. రంగ కుమార్, ఫైనాన్స్ ప్రధాన అధికారి జె. మహేష్, జివిఎంసి డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరు శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1 న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జిల్లాకు రాక

శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డాక్టర్ ఎన్.రమేష్ కుమార్, శ్రీకాకుళం జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ జె.నివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీన విజయవాడ నుండి హెలికాప్టర్ లో బయలుదేరి విశాఖపట్నం చేరుకుంటారని, అక్కడ నుండి అదే రోజు బయలుదేరి మధ్యాహ్నం 3.45 గం.లకు శ్రీకాకుళం చేరుకుంటారని తెలిపారు. జిల్లా కలెక్టర్, జాయంట్ కలెక్టర్లు, ఎస్.పి, అడిషనల్ ఎస్.పి.లు, డి.ఎస్.పి.లు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ, డిప్యూటీ సి.ఇ.ఓ, ఆర్.డి.ఓ.లు, జిల్లా పంచాయితీ అధికారి, తదితర అధికారులతో పంచాయితీ ఎన్నికల ప్రక్రియపై సాయంత్రం 4.00 గం.ల నుండి 5.30 గం.ల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీకాకుళం నుండి బయలుదేరి విజయనగరం వెళ్తారని జిల్లా కలెక్టర్ వివరించారు.

## కవి సమయం

# పరోపకారం ఇదం పుణ్యం

పరోపకార పుణ్యాయ
పాపాయ పరపీడనం అన్నది ఆర్యోక్తి
నిరంతరం అప్రమత్తతో
మెలగడమే అసలు విజయ రహస్యం
అజాగ్రత్త అపజయానికి సోపానం
పరోపకారమే లక్ష్యంగా బ్రతికే
మానవుడికి అమరత్వం సాధ్యం
రాళ్ళ దెబ్బలు తిన్నా
తియ్యని ఫలాలను అందించే చెట్లు
ఔషధం లాంటి కమ్మని
పాలను ఎల్లెడలా ఇచ్చే గోమాత
పరోపకార తత్వానికి
చక్కని నిదర్శనములు

కవిత రచన:
సి.ప్రతాప్

# పంచాంగం

మాసం : పుష్య; తిథి : తదియ రా.10.08; పుబ్బ తె.3.18; వ.ఉ.11.50ల 1.22. | ఆదివారం 31-01-2021


a **మేషం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కానుకలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. C **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. d **కర్కాటకం** : రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చు కుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యో గులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బంది లెదుర్కొంటారు. g **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. i **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడ తాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగు తాయి. j **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అను మానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభి ప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపా రాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగు తారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. L **మీనం** : ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టు బడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు.

# అహింసామూర్తికి నివాళి

### ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : జాతిపిత, అహింసామూర్తి మహాత్మగాంధీ వర్ధంతిని శనివారం ఉదయం ఏయూలో నిర్వహించారు. ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న మహాత్మగాంధీ విగ్రహానికి వర్సిటీ అధికారులు పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఐక్యత, సమగ్రత, సమిష్టి తత్వం గాంధీజీ నుంచి నేర్చుకోవాలన్నారు. దేశాన్ని ఏకం చేస్తూ స్వాతంత్ర్య పోరాటం జరిపిన విధానం నిరుపమానమన్నారు. ప్రపంచానికి సత్యం, అహింసల శక్తిని చాటిన మహనీయునిగా మహాత్మగాంధీ నిలుస్తారన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, డీన్‌లు సి.హెచ్ పాండు రంగా రెడ్డి, టి.షారోన్ రాజు, ప్రవేశాల సంచాలకులు ఆచార్య నాయుడు, ఎన్‌ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శంకర రావు తదితరులు పాల్గొన్నారు.



అయోధ్యలోని శ్రీ రామ్ ఆలయ నిర్మాణం కోసం, కాశీశ్వనాథ్ రాజు బిజెపి నాయకుడు మరియు అతని స్నేహితులు సిఎంఆర్ రమణ, విద్యా సాగర్, జెడి లక్ష్మీనారాయణ, ఓ.నరేష్ కుమార్, కె. సత్యనారాయణ, సాంబశివ రావు , శ్రీ శ్రీ రామ్ జన్మభూమి తీర్థ క్షేత్రానికి పది లక్షలు (రూ .10,00,000) నేడు ఈ చెక్కులను శ్రీ భతత్ జి ఆర్ఎస్ఎస్ ప్రాంత్ ప్రచారక్ (ఏ పి ఆర్ ఎస్ ఎస్ హెడ్ )కు అందించారు.
ఈ సందర్భముగా శ్రీ భరత్ జీ వారి స్ఫూర్తిని ప్రశంసించారు.

# మృతుడు గణేష్ కుటుంబానికి 15 లక్షల చెక్కు అందజేత





పరవాడ : పెందుర్తి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఇటివల జె.ఎన్. ఫార్మాసిటీ యస్ విఆర్ డ్రగ్స్ కంపెనీ లో మరణించిన మల్లువలస గణేష్ సతీమణి మల్లువలస నాగమణి కి పరిహారం కింద 15 లక్షల చెక్ ను అందజేశారు. ఈ చెక్కును పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. తదనంతరం పార్టీకార్యాలయం లో జాతిపిత మహాత్మా గాంధీ వర్థంతి కార్యక్రమం లో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాస రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపూడి భగవాన్ జయరామ్, పరవాడ వై.సి.పి జడ్పీటీసీ అభ్యర్థి పి.ఎస్ రాజు, ఆర్.ఈ. సి.ఎస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు, బొంది అచ్చిబాబు, బొంది మసేను, అర్జిల్లి మసేను,ఎస్.వి.ఆర్ డ్రగ్స్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ కు
# డాక్టర్ మాధురిదేవి చే వైద్య విజాన సదస్సు



ఏలేశ్వరం : తూ.గో.జిల్లా ఏలేశ్వరం స్దానిక అమ్మ హాస్పిటల్ అధినేత డాక్టర్ యస్.మాధురి దేవి బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ సభ్యులకు శనివారం వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో ప్రస్తుత పరిస్దితులలో ప్రజలు అతిచిన్న వయస్సులోనే ఎదుర్కొంటున్న మధుమేహం, అధిక క్రొవ్వు తదితర సమస్యలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం యూనిట్ ప్రెసిడెంట్ బర్రే.నరసింహమూర్తి,ప్రదాన కార్యదర్శి ఆర్.శ్యామ్ కుమార్, కోశాధికారి సిహెచ్.దుర్గా శంకర్ మరియు ఏలేశ్వరం మండలం యూనిట్ సభ్యులు జనార్ధన్, తమ్మారావు, పి.అప్పారావు, యు.రామస్వామి, ఇ.సూరిబాబు, జి.వెంకటరమణ, యు.చంద్రుడు, హరీష్,శాంతి రాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## పంచాయతీ ఎన్నికల్లో
# పోటాపోటీగా నామినేషన్లు

దేవరాపల్లి : మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికలకు రెండోరోజు పోటాపోటీగా నామినేషన్లు దాఖలయ్యాయి. తొలిరోజు సర్పంచ్ అభ్యర్థులకు 13 నామినేషన్లు దాఖలు కాగా, వార్డ్ మెంబర్ కు 27 నామినేషన్లు నమోదు అయ్యాయి. రెండో రోజు దేవరాపల్లి, చింతలపూడి మినహా మిగిలిన అన్ని నామినేషన్ కేంద్రాలలో సర్పంచ్, వార్డు మెంబర్లకు అడపాదడపా నామినేషన్లు దాఖలయ్యాయి. వాలాబు గ్రామ పంచాయతీలో 25 నామినేషన్లు నమోదు కాగా అందులో ఐదు సర్పంచ్ అభ్యర్థులు, 20 వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలయ్యాయి. రైవాడలో మూడు సర్పంచ్ అభ్యర్థులు, 12 వార్డు మెంబర్లకు నామినేషన్ వేశారు. తామరబ్బా గ్రామ పంచాయతీ నుంచి రెండు సర్పంచ్ అభ్యర్థులు, 14 వార్డు మెంబర్లకు నామినేషన్లు వేసినట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిహెచ్ సుబ్బలక్ష్మి తెలిపారు. దేవరాపల్లి, చింతలపూడి పంచాయతీలో రెండో రోజు కూడా ఒక్క నామినేషన్ దాఖలు కాలేదు.

# జాతిపిత మహాత్మాగాంధీజీ కు ఘన నివాళులు



గాజువాక: అగనంపూడి శివాలయం వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడు కలు శనివారం ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు గవర సోమశేఖర్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో మాట్లాడుతూ...దేశ స్వాతం త్రం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా భారత ప్రభుత్వం 30 జనవరి అమర వీరుల దినోత్సవంగా ప్రకటించిందని, వారు చేసిన త్యాగాన్ని భావితరాలకు తెలియ చేయవలసిన భాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని తెలియజేసారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీకి దేశం కోసం ప్రాణాలర్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా జనసేన పార్టీ తరపున ఘన నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మోటూరి వెంకట రమణ, మంత్రి మురళి, విందుల చిరు రాజు, పి.వశంత్, బుదిరెడి అప్పారావు, గొంతిన గోపి, గంగరాజు, ముద్దు సతీష్, విజయ్ కుమార్, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా...
# తప్పిన పెను ప్రమాదం



గాజువాక: దువ్వాడ పోలీస్టేషన్ పరిధి ఆగనంపూడి వద్ద శ్రావణ్ షిప్పింగ్ కు చెందిన లారీ శనివారం తెల్లవారుజామున బోల్తా పడింది. ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వివరాలలోకి వెళితే.....షీలానగర్ నుంచి అచ్యుతాపురం ఓ ప్రైవేట్ కంపినిలోకి కూలింగ్ టవర్ తో వెళ్తున్న లారీ ఆగనంపూడి వద్ద రోడ్డు పక్కకు తీసే క్రమంలో బోల్తా పడింది. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటన పై దువ్వాడ పోలీసులు తెలిపారు. ఏదైమైనా ఎటువంటి సంఘ టనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సబ్ కలెక్టర్ మౌర్య
# ఆకస్మిక సందర్శన



నర్సీపట్నం : పంచాయతీ ఎన్నికల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని మండల పరిషత్ కార్యా లయంలో సిబ్బందికి నర్సీ పట్నం నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి , నర్సీపట్నం సబ్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య సూచించారు. నర్సీపట్నంలో ఉన్న మండల పరిషత్ కార్యా లయాన్ని ఆమె శనివారం రాత్రి ఏడున్నర గంటలకు ఆకస్మికంగా సంద ర్శించారు.

అక్కడ ఉన్న ఎన్నికలకు సంబంధించిన సామగ్రిని ఆమె నిశితంగా పరిశీలన చేశారు. వాటి జాగ్రత్త తదితర విషయాలను అడిగి తెలుసు కున్నారు. సిబ్బంది అందుబాటులో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఎంపిడిఓ ఎన్ జయ మాధవి పరిపాలన అధికారి రమణబాబు ఈఓ పిఆర్‌డిసి హెచ్ ప్రేమలీల తదితరులు ఉన్నారు.

# క్రమశిక్షణ... అంకితభావం.... గోవర్ధన్ సొంతం



గాజువాక : విధినిర్వాహణలో క్రమశిక్షణ, అంకితభావం గోవర్ధన్ సొంతమని సీనియర్ మెరైన్ ఇంజినీర్ డి.యస్.కే. పి. చౌదరి పేర్కొన్నారు. విశాఖ పోర్ట్ ట్రస్ట్ చీఫ్ మెకానికల్ డిపార్ట్‌మెంట్ ఫ్లోటింగ్ క్రాఫ్ట్ సెక్ష న్ లో గోవర్ధన్ విధులు నిర్వహించి పదవీ విరమణ పొందారు. శనివారం సంబంధిత విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో తోటి కార్మికులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ మెరైన్ ఇంజినీర్ డి.యస్.కే. పి. చౌదరి పాల్గొని ఆయనను శాలువ తో సత్కరించారు. సీనియర్ మమెరైన్ ఇంజనీర్స్ బి.జగదీష్.పి.యమ్. ఆర్.ప్రసాద్,సుందరేషన్, నారాయణ రావులు మొమెంట్ తో సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ చీఫ్ మెకానికల్ డిపార్ట్ మెంట్ ఫ్లోటింగ్ క్రాఫ్ట్ సెక్షన్ లో అంచెలు అంచెలు గా ఎదిగి ఫస్ట్‌క్లాస్ డ్రైవర్ గా ఏ.గోవర్ధన్ విధులు నిర్వహించి 31 సం.లు పూర్తి సర్వీస్ చేసారన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, తోటికార్మికులతో సఖ్యతగా మెలుగుతూ, యాజమాన్యానికి అనుకూలంగా, అధికారుల ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించి విధినిర్వహణలో మంచి పేరు తెచ్చుకొని, తోటికార్మికులకు ఆదర్శంగా నిలిచిన ఉత్తమ కార్మికుడు గోవర్ధన్ అని కొనియాడారు. ఆయనను తోటికార్మికులు ఆదర్శంగా తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫోర్ మెన్ రఘు, రమణ మూర్తి, కార్మికులు, యూనియన్ నాయకులు బి.యమ్. యస్.రవి శంకర్,వేణు, రామారావు,కే. ఆర్.కే. యన్.అప్పా రావు, బోడేటి మహేష్ డి.అప్పల రాజు,డి.సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే గణబాబు



ములగాడ : జీవీఎంసీ 59వార్డ్ ములగాడ మండల కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీశ్రీశ్రీ ఉమారామలింగేశ్వర స్వామి పరస మహొత్సవం సందర్భంగా స్వామి వారిని పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరిం చారు. శనివారం కమిటీ ఆధ్వ ర్యంలో శ్రీశ్రీశ్రీ ఉమారామ లింగేశ్వర స్వామి పరస మహొత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా గణబాబు పాల్గొని మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని భావి తరాలకు తెలియజేసేందుకు ఇటువంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా నాయకులు మిత్తిరెడ్డి శంకర్, రేవల్ల సత్యనారాయణ,నక్క లక్మణరావు,ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌కుమార్‌కు ఆర్ధిక సాయం చేసిన శివప్రసాద్



వైద్యులతో మాట్లాడుతున్న శివప్రసాద్

కొయ్యూరు : గొలుగొండ మండలం పొగచెట్లపాలెం గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి కుమారుడు పవన్‌కుమార్ అనారోగ్యంతో విశాఖపట్నం కిమ్స్ హాస్పటల్‌లో అత్యవసర చికిత్స పొందుతున్నాడు. ఈ చికిత్సకు ఇప్పటికే నాలుగు లక్షలు వరకు అప్పులు చేసి దాతల సహాయంతో ఖర్చు చేశారు. ఇంకా మూడు లక్షల వరకు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో సామాజిక మధ్య మాలు ద్వారా సహాయం కోసం అభ్యర్థిం చారు. సోషల్ మీడి యాలో వచ్చిన కథనాన్ని చూసి చలించి నేను సైతం ఫౌండేషన్ ఫౌండర్, అరకు ఎంపి గొడ్డేటి మాధవి భర్త శివప్రసాద్ ఆ బాలుడిని పరా మర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. డాక్టర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యానికి పవన్ ఫీజు తగ్గించాలని కోరారు.

# లచ్చన్నపాలెంలో ఘనంగా గౌరీపరమేశ్వరుల పండుగ



గౌరీపరమేశ్వరుల నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం గ్రామంలో శనివారం గౌరీపరమేశ్వరుల పండుగ మహోత్సవాన్ని గ్రామస్థులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తులు సందడి చేశారు.అనంతరం సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోతల రాంబాబు, పాల ప్రెసిడెంట్ కన్నూరి వెంకటరమణ, మాజీ ఎంపిటిసి బొడ్డు దేముడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి



గాజువాక : జాతిపిత మహాత్మా గాంధీ 73వ వర్ధంతి కార్యక్రమాన్ని గాజువాక 73వార్డు సనత్ నగర్లో మహాత్మా మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు జాగరపు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు వైకాపా అభ్యర్థి భూపతి రాజు సుజాత ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ జగరపు శ్రీను మాట్లాడుతూ... నేటి యువత మహాత్మా గాంధీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని అన్నారు. అలాగే 2018లో తాను నిలబెట్టాలనుకున్న గాంధీ విగ్రహాన్ని రాజకీయ కుట్రతో జీవీఎంసీ అధికారులతో విగ్రహాన్ని స్వాధీనం చేసుకుని ఇప్పటికి 2 ఏళ్ళు గడిచిన తనకు విగ్రహాన్ని ఇవ్వలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు గాంధీ విగ్రహం విషయంలో జోక్యం చేసుకుని విగ్రహాన్ని తమకు అందేలాచర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా స్థానికంగా వున్న పిల్లలకు పుస్తకాలు, బూట్లు అందజేశారు. కార్యక్రమంలో మురళి, పీ ఎన్ అప్పారావు, రాజు, ఏం ఎస్ పాత్రుడు, నాని శ్రీను, వినోద్, వాసు, కమల్, అశోక్, ట్రస్ట్ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పూర్తి సంసిద్ధతతో ఉండాలి

## నర్సీపట్నం సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య



నర్సీపట్నం : గ్రామ పంచా యతీ ఎన్నికలను ప్రశాంత వాతా వరణంలో నిర్వహించి విజయ వంతం చేయాల్సిందిగా నర్సీపట్నం సబ్ కలెక్టర్ మరియు డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అధారిటీ ఆఫీసర్ ఎన్.మౌర్య ఆదేశించారు. శని వారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్వోలు, ఏఆర్వో లకు ఎన్నికల శిక్షణా తరగతులను నిర్వహిం చారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్ పరిధిలో రెండవ విడత ఫిబ్రవరి 2వ తేదీన నోటిఫికేషన్ జారీ,నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. నామినేషన్ల స్వీకరణ ఉదయం 10.30 నుండి సాయం త్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల ఏర్పాట్లను సిద్ధం చేసి, పంచాయతీ ఎన్నికల ను సజావుగా నిర్వహిం చాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని క్షుణ్ణంగా చదువు కొని ఎక్కడ ఎటు వంటి పొరపాట్లు జరగ కుండా చూడాలన్నారు. ముందుగా ఎన్నికలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమానికి డివిజనల్ పంచాయతీ అధికారి శిరీష రాణి,పాయకరావుపేట నియోజక వర్గ ఇంఛార్జి అధికారి రవి జోసెఫ్, మండల ప్రత్యేక అధికారులు, ఆర్వో లు, ఏఆర్వో లు హాజరయ్యారు. అనంతరం సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య మీడియా తో మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్ పరిధిలో గల 10 మండలాలలో రెండవ విడత పంచాయితీ ఎన్నికల నిర్వహణ జరగనుందని అన్ని ఏర్పాట్లను పక్కాగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 2వ తేదీన నోటిఫికేషన్ జారీ, ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ నామినేషన్ల ప్రక్రియ ఫిబ్రవరి 4వ తేదీ వరకూ ఉంటుందని అన్నారు. 5వ తేదీ నామినేషన్ల పరిశీలన, 6వ తేదీ అభ్యంతరాల(రిజక్షన్స్) పరిశీలన, 7వ తేదీ తుది నిర్ణయం(డిస్పోసల్ అప్పీల్స్), 8వ తేదీ ఉపసంహరణ (విత్ డ్రాల్స్) ఉంటాయన్నారు. ఫిబ్రవరి 13వ తేదీ పోలింగ్ ప్రక్రియ ఉదయం 6:30 నుండి సాయంత్రం 3:30 వరకు జరుగు తుందన్నారు. అనంతరం సాయంత్రం 4 గంటల నుండి ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. నర్సీపట్నం డివిజన్ 10 మండలాలకు డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆధారిటీ ఆఫీసర్గా ను, దానితోపాటు నర్సీపట్నం నియోజకవర్గ ప్రత్యేక అధికారిగా వ్యవ హరిస్తానని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారి ఎన్నికల పర్యవేక్షణ చేయడం జరుగు తుందన్నారు. 95 మంది రిటర్నింగ్ అధికారులు, 95 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు మొత్తం 190 మందిని నియమించడం జరిగిందన్నారు. మండలాల వారీగా సమస్యాత్మక(74), అత్యంత సమస్యాత్మక (83) మొత్తం 157 గ్రావ పంచా యతీలను గుర్తించడం జరిగిం దన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించడం తో పాటు పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓటరు లిస్ట్ కు సంబంధించి 20 20 మార్చి వరకూ జరిగిన ఓటర్ల సవరణ జాబితాను అన్ని పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

డివిజన్ లో 4,38,058 మంది ఓటర్లు,263 గ్రామ పంచా యతీలు, 2584 పోలింగ్ కేంద్రాలు, 75 నామినేషన్ సెంటర్లు ఉన్నాయన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ఎలక్షన్స్ సెల్ పెట్టడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నంబర్లు. 77318 03255, 84650 13255 24/7 కంట్రోల్ రూం లో ప్రత్యేక సిబ్బందిని డ్యూటీ వేయడం జరిగిందన్నారు ఏ ప్రాంతంలోనైనా ఎన్నికల నియమావళి ని ఉల్లం ఘిస్తున్నట్లు దృష్టి కి వస్తే కంట్రోల్ రూం కి కంప్లైంట్ చేయొచ్చు నని వెంటనే తగు చర్యలు తీసుకొంటామని తెలిపారు.

# గెలుపే ధ్యేయంగా పని చేయాలి

## మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పిలుపు



పాడేరు : స్థానిక పంచాయతీ ఎన్నికల్లో ప్రతియొక్కరు పనిచేయాలని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు.ఈరోజు పాడేరు నియోజకవర్గ పరిధిలోని మాజీ పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలతో కుమ్మరిపుట్టు లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పాడేరు నియోజక వర్గం ఎమ్మెల్యేల అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ వారు ఎన్ని కుతంత్రాలు చేసిన డబ్బులు పంచి పెట్టిన గెలుపు మాత్రం తెలుగుదేశం పార్టీదే అని అన్నారు. నియోజకవర్గమ్ లోని 109 పంచాయతీలకు ఈ ఎలక్షన్ చాలా ముఖ్యమైనది అని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకోవలని అప్పుడే అధికార పార్టీ ఐనా వైఎస్సార్ పార్టీకి తగిన బుద్ధి కలుగుతుందని అన్నారు.

అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అభివృద్ధిలో మాత్రం సున్యం అని ఆమె అన్నారు. ఎక్కువ పంచాయతిలలో గెలుపొందితే ఎమ్మెల్యే తో పనిలేకుండా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పంచాయతీలను అభివృద్ధి చేసుకోవచ్చు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో

తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు, పార్టీ నాయకులు బొర్రా నాగరాజు, కోడ సురేష్ కుమార్, గోవిందు, రోబ్బి, రాము మహిళ నాయకులు పార్టీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ గ్రామ సర్పంచ్ గా మరొక్క సారి అవకాశం ఇవ్వండి

## గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తా - పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు





పరవాడ : వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పరవాడ గ్రామ మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు తన స్వగృహంలో కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారుల తో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో చుక్క మద్దతుదారులు హాజరు అయ్యారు.ఈ సమావేశంలో చుక్క రాము నాయుడు మాట్లాడుతూ తన రాజీకియ జీవితం అంతా గ్రామ అభివృద్ధికే ప్రాముఖ్యత ఇచ్చాను అని పై పదవలకి వెళ్ళే అవకాశాలు వచ్చిన గ్రామం మీద ఉన్నా మక్కువ వలన గ్రామ రాజికియలకే పరిమితం అయ్యాను అని అన్నారు. గ్రామంలో యువకుల అందరితో కలిపి యంగ్ మెన్ అసోసియేషన్ ను 1981లో స్థాపించి అనేక సామాజిక, సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగ కరమయిన పనులు ఎన్నో చేశాసాను అన్నారు. గ్రామంలో 1986లో విశాఖ పాల సొసైటీ ఏర్పాటు చేసి పాడి రైతులకు ఒక ఆర్థిక బోరోసా కలిపించాము అని అన్నారు. 1988 నుండి 2001 వరకు మరల 2013 నుండి 2018 వరకు తన గ్రామ సర్పంచుగా పదవీ కాలంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చెప్పటి గ్రామం యొక్క స్వరూపం మార్చాను అని ఈ అభివృద్ధి కార్యక్రమాలు అన్నిటిని ప్రజలు, నాయకులు, చుట్టూ పక్కల ఎన్టీపిసి, పార్మా కంపెనీల సహకారంతో విజయవంతం చేశాను అని, గ్రామంలో ప్రజలు ఎటువంటి గొడవలు పడకుండా అందరన్ని ఐక్యమత్యంగా ఉంచడానికి కృషి చేశాను అని అన్నారు. తను గ్రామ సర్పంచ్ గా పదవి చేసిన కాలం అంతా తాను ఉన్నా పార్టీ రాష్ట్రంలో ప్రతిపక్షంలోనే ఉండడం వలన గ్రామాన్ని అభివృద్ధి చెయ్యడంలో,అన్ని సదపాయాలూ కలిపించడం లో కొన్ని ఇబ్బందులు పడ్డాను అని ప్రస్తుతం వైఎస్సార్సీపీ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున పెందుర్తి శాసన సభ్యులు అదీప్ రాజ్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెయ్యడానికి అవకాశాలు తనకు పుష్కలంగా ఉన్నాయి అని అన్నారు. ఈ సదర్భంగా చుక్కా రాము నాయుడు గ్రామ ప్రజలు అందరిని మరొక్క సారి పరవాడ గ్రామ సర్పంచుగా అవకాశం కల్పించాలని తనకు మద్దతు తెలిపి అధ్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే పరవాడ గ్రామాన్ని అన్నీ విధాలుగా జెట్ స్పీడ్ తో అభివృద్ధి చేసి చూపిస్తాను అని, తన దగ్గర పక్కా ప్రణాళిక సిద్ధంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గండి నమోబాబు, చుక్క రవికుమార్, పోతల అప్పలనాయుడు, గండి ఈశ్వరరావు, గండి అప్పలనాయుడు, పరవాడ జగదీష్ రావు,కర్రి అప్పలనాయుడు, రెడ్డి పైడమ్మ, పైల చినబాబు, ద్వారపూడి శ్రీనివాసరావు, పైల సత్యనారాయణ మాస్టర్, బొద్దపు అయ్యాబాబు, పయిల రాధాకృష్ణ, రొంగలి అప్పల నాయుడు, పైల మురళి, చింతల సూరిబాబు, రెడ్డి నారాయణరావు, బొడ్డు బుజ్జి, చుక్కా గోపి అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి



భీమునిపట్నం : జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు భీమునిపట్నం టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా బీచ్ రోడ్డు లో ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, కనకల అప్పలనాయుడు ,వాడమొదలు సత్యారావు,కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే తగరపువలసలో జీవీఎంసీ ఫస్ట్ వార్డ్ టీడీపీ అభ్యర్థి పిట్టా సురేష్ అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యంలో తగరపువలస రాజవీధి గాంధీ బొమ్మవద్ద తగరపువలస జంక్షన్ గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోసూరు రాంబాబు, పైడిరాజు, యూత్ అధ్యక్షులు సదానంద, ప్రచార కమిటీ అధ్యక్షుడు పిల్లా రాజేష్, కార్యవర్గ సభ్యులు బెవర సాయి, తదితరులు పాల్గొన్నారు. అలాగే వె ల్లం కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రధానోపాధ్యాయులు, ఎస్. డి. బాబూలాల్, బిజేపి సీనియర్ నాయకులు, శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్, చైర్మన్, పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, లు జాతి పితా మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గాంధీజీ మన కోసం అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ,విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతి పిత మహాత్మా గాంధీజీ అని అన్నారు. దుక్క వెంకట రమణ,జీ లక్ష్మీ రావు, శ్రీను ల్గొన్నారు.

# జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పెందుర్తి యూనిట్ నూతన కార్యవర్గం



గోపాలపట్నం : జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియోషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పెందుర్తి యూనిట్ కార్యవర్గాన్ని శనివారం కుమారీ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎన్ను కొన్నారు. ఈకార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితు లుగా విచ్చేసిన పశ్చిమ నియోజకవర్గ ఎమ్మేల్యే గణబాబు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో జర్నలిస్టులు అందరూ మెలగాలని సమాజానికి మీసేవలు అవసరమని అన్నారు. ముందుగా మహాత్మగాంధీ వర్ధంతి సంధర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

వ్యవస్థాపక అధ్యక్షులు సోడిశెట్టి దుర్గారావు జిల్లా అధ్యక్షులు అమిత్ జిల్లాప్రధాన కార్యధర్శి వాల్మీకినాగరాజు వైస్ ప్రసిడెంటు శ్రీను పెందుర్తి యూనిట్ గౌరవ అధ్యక్షులుగా సూర్యప్రకాష్ అధ్యక్షులుగా వల్లూరి కనకరాజు కార్యధర్శిగా బొడ్డేటిరాము ని ఎన్నుకున్నారు.

# శ్రీ సింహాద్రినాధున్ని దర్శించుకున్న రాష్ట్ర మంత్రిముత్తంశెట్టి శ్రీనివాసరావు



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజనాభివృద్ధి, క్రిడా శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి కి ఈ ఓ డి వెంకటేశ్వర రావు ఇతర అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలుకగా అనంతరం కప్పస్తంభం ఆలింగనం చేసుకొన్న అనంతరం అంతర

ఆలయంలో ప్రేత్యేక పూజలు జరిపారు వేదపండితులు ఆశీర్వచనాలు అందించగా ఆలయ అధికారులు..తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో సింహాచలం బోర్డ్ సభ్యులు, స్థానిక వైసీపీ 98 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి యెర్ర వరహనరశింహం తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి అనుసరించాలి

## మాకవరపాలెం ఎంపిడిఓ అరుణశ్రీ

మాకవరపాలెం : ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని మాకవరపాలెం ఎంపిడిఓ అరుణశ్రీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఎక్కడా లేకుండా తొలగించాలన్నారు. వాంటీర్లను సచివాలయాలకు రాకుండా చూడాలన్నారు. సభలు, సమావేశాలు, ప్రచారారాలపై నిఘా పెట్టాలన్నారు. మైక్‌ల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. మండలంలో మొత్తం 31 పంచాయతీలకు వచ్చే నెల 13న ఎన్నికలు జరగనున్నాయన్నారు. వీటిలో పిపి.అగ్రహారం సచివాలయంలో నారాయణరాజుపేట, పిపి.అగ్రహారం, బిఎస్‌పేట, జంగాలపల్లి నామినేషన్లు స్వీకరిస్తా మన్నారు. బూరుగుపాలెం తాడపాల, బూరుగు పాలెం, పెద్దిపాలెం, పాపయ్యపాలెంలో ముషిడిపాలెం, పాపయ్యపాలెం, పైడిపాల, చామంతిపురం, తూటిపాల సచివాలయంలో కె.తూటిపాల, తూటిపాల, మామిడిపాలెం, అప్పన్నదొరపాలెం నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. లచ్చన్నపాలెంలో కొండలఅగ్రహారం, జి.గంగవరం, వజ్రగడ, లచ్చన్నపాలెం నామినేషను, రాచపల్లిలో రాచపల్లి, జి.వెంకటాపురం, జి.కోడూరు నామినేషన్లు, శెట్టిపాలెంలో భీమబోయినాపలెం, శెట్టిపాలెం, జెడ్.గంగవరం, గిడుతూరులో మల్లవరం, బయ్యవరం, గిడుతూరు నామినేషన్లు, మాకవరపాలెం సచివాలయంలో రామన్నపాలెం, తామరం, మాకవరపాలెం పంచాయతీల అభ్యర్థుల నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. అందరు కార్యదర్శుల వద్ద ఓటర్ల జాబితాలు ఉంచుకోవాలన్నారు.



అనకాపల్లి మండలం సీతానగరం పంచాయితీ టీడీపీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి సుంకర చంటి శనివారం నామినేషన్ వేశారు. ఆయన వెంట వాసుపల్లి నాగేశ్వరరావు, సూరిశెట్టి అప్పలనాయుడు, గంగుపాం మహేశ్వరరావు, ప్రకాష్, తదితరులు ఉన్నారు.



అనకాపల్లి మండలం తగరంపూడి పంచాయితీ వైసీపీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థిగా యాదగిరి అప్పారావు శనివారం నామినేషన్ వేశారు.

# గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న ప్రముఖులు





అనకాపల్లి : ఉత్తరాంధ్ర ప్రసిద్ధి గాంచిన గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామునుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి, గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసారు. ఈసందర్భంగా ఎంపీ సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు, ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్, వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నకర్, వైసీపీ పట్టణ అద్యక్షుడు మందపాటి జానకిరామరాజు, పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, తదితరులు గౌరీ పరమేశ్వరుల్ని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వీరిని కమిటీ చైర్మన్ సంతోష్ అప్పారావు నాయుడు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌరీ పరమేశ్వరుల చిత్రపటాన్ని అందజేశారు.

కొణతాల శ్రీనివాసరావు, కొణతాల నూకమహలక్ష్మినాయుడు, పివి రమణ, దాడి కృష్ణ, సూరిశెట్టి నర్సింహరావు, పెంట కోట జగది, కొణతాల కృష్ణరాజు, కెఎం నాయుడు, పొలిమేర శ్రీను, గండేపల్లి మురళీ, పెంటకోట లక్ష్మినారాయణ, మళ్ల రాజు, ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# టీడీపీ కార్యకర్తల సమావేశం



సమావేశమైన టీడీపీ కార్యకర్తలు

గొలుగొండ : గొలుగొండ మండలం ఏటిగైరంపేట గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సినియర్ నాయకులు బిడిజాన రామకృష్ణని సర్పంచ్ అభ్యర్థిగా కార్యకర్తలందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ నల్లబెల్లి నూకరాజు, రాజుబాబు, అల్లు స్వామి, కిల్లాడ నరేశ్, నల్లబెల్లి కుమార్, నందిపల్లి రమణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయం లో జరిగే ప్రజాస్పందన కార్యక్రమంనకు అందరూ హాజరుకావలెను

### జోనల్ కమిషనర్ గోవిందరావు



భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు కొరకు భీమునిపట్నం జోనల్ పరిధిలో తమ పరిధిలో ఉన్న సచివాలయంను సంప్రదించాలనీ భీమునిపట్నం జోనల్ కమీషనర్ సి.హెచ్ గోవిందరావు తెలిపారు.అంతేకాకుండా భీముని పట్నం జోన్ నందు గల 1,2,3 ,4(విలీన గ్రామాలకు) సంబంధించి ప్రభుత్వ పథకాలు పొందుటలో గాని మరి ఏ ఇతర సమస్యలుకు గాని ఇబ్బందులు కలిగిన ఎడల వారి వార్డులకు సంబంధించిన సచివాలయం ప్రజాస్పందన కార్యక్రమం నకు హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

## పూడిమడక టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా మేరుగు కొండమ్మ నామినేషన్



అచ్యుతాపురం : మండలంలో పంచాయతీ ఎన్నికలు సందర్భంగా రెండో రోజు సర్పంచ్, వార్డు మెంబర్లు అభ్యర్థులు శనివారం నామినేసన్లు వేశారు.

మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడక టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా టిడిపి నాయకులు మేరుగు బాపునాయుడు సతీ మణి మేరుగు కొండమ్మ తమ మద్దతుదారులతో భారీ ఊరేగింపుగా వెళ్లి గ్రామ సచివాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

## సీనియర్ అసిస్టెంట్‌కు ఘన సన్మానం



కొయ్యూరు : కొయ్యూరు ఎంపిడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన వారణాసి అచ్యుతమాంబకు శనివారం సన్మానసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్యుతమాంబకు శాలువతో ఘనంగా సత్కరించారు. 14 నెలల పాటు మండల పరిషత్ కార్యాలయంలో విధుల్లో అంకితభావంతో పని చేస్తూ ప్రజల మన్ననలు పొందారని పలువురు కొనియాడారు. ఎంపీడీవో మేరీరోజ్‌తో పాటు పలువురు జెఈలు, ఇన్‌చార్జ్ ఈఒపిఆర్‌డి రామగోవిందు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.

## జనసేన కార్పొరేట్ అభ్యర్థిని పరిమి భువనేశ్వరి ఆధ్వర్యంలో శ్రీ రామ శోభాయాత్ర

భీమునిపట్నం : అయోధ్య శ్రీ రామ జన్మభూమి మందిరం నిర్మాణం నిధి సమర్పణ కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో జనసేన కార్పొరేట్ అభ్యర్థిని పరిమి భువనేశ్వరి ఇంటి వద్ద నుండి తగరపు వలస జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వరకు శ్రీ రామ శోభాయాత్ర జరిగింది. అనంతరం ఇంటికి ఇంటికి ప్రచారం చేస్తూ విరాళాలు సేకరించడం జరిగింది. కార్య క్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఒకట వ వార్డు తరుపున 18 వేల రూపాయలు విరాళం సేకరించి ఆర్ఎస్ఎస్ ఐనాడ దుర్గాప్రసాద్ మరియు జి. నాగేశ్వర్రావులకు అందజేశారు.

# నేడు పల్స్ పోలియో




శ్రీకాకుళం : సార్వత్రిక పల్స్ పోలియో కార్యక్రమం ఈ నెల 31న జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సి.చంద్ర నాయక్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శని వారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ మాట్లాడుతూ అది వారం జిల్లాలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి 1,616 బూత్ లను ఏర్పాటు చేసామని చెప్పారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 968, పట్టణ ప్రాంతాల్లో 119, గిరిజన ప్రాంతాల్లో 529 ఏర్పాటు చేసామని తెలిపారు. 7,218 మంది సిబ్బంది పాల్గొంటున్నారని చెప్పారు. ఫిబ్రవరి 1,2 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్ళి చిన్నారులు పల్స్ పోలియో చుక్కలు వేసుకున్నది లేనిది పరిశీలిస్తారని తెలిపారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులు 2,33,683 మంది ఉన్నారని చెప్పారు. మూడు లక్షల డోస్ లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షణకు 158 సూపర్ వైజర్లు నియమించామని చెప్పారు. సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ సంస్థలు, మత్స్యకార ప్రాంతాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయుటకు 83 మొబైల్ టీమ్ లు, రైల్వే స్టేషన్లు, బస్సుస్టేషన్లు, అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు, సంతలు, జాతరలు తదితర ప్రయాణాల్లో ఉన్న చిన్నారుల కోసం 50 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేసామని వివరించారు. జిల్లాలో 275 హై రిస్క్ ప్రాంతాలు ఉన్నాయని, అచ్చట 20,608 కుటుంబాలు ఉండగా 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు 7,344 మంది ఉన్నారని చెప్పారు. చిన్నారులను తీసుకు వచ్చే తల్లిదండ్రులు కోవిడ్ నియమ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని విజ్ఞప్తి చేసారు. పోలియో చుక్కల కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని డి.ఎం.హెచ్.ఓ చెప్పారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.జగన్నాథ రావు మాట్లాడుతూ పోలియో చుక్కలను వేయించడంలో తల్లిదండ్రులు అశ్రద్ధ వహించరాదన్నారు. ఇప్పటికి పోలియో భయం ఉందని పేర్కొంటూ 2020 సంవత్సరంలో ప్రక్క దేశాలైన పాకిస్తాన్ లో 84, ఆఫ్ఘనిస్తాన్ లో 56 కేసులు నమోదు అయ్యాయని, వాటి ప్రభావం ఉండవచ్చని తెలిపారు. పోలియో ద్వారా దివ్యాంగులుగా మారడం వలన ఇతరులపై ఆధారపడే అవకాశం రావచ్చని, అటువంటి పరిస్థితిని చిన్నారులకు తల్లిదండ్రులుగా కల్పించరాదని కోరారు. జిల్లాలో నువ్వల రేవులో 2004లో చివరి పోలియో కేసు నమోదు కాగా, దేశంలో 2011లో పశ్చిమ బెంగాల్ లో మత్స్యకార ప్రాంతంలో చివరి పోలియో కేసు నమోదు అయిందన్నారు. 2014 సంవత్సరం నుండి దేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. కరోనా లక్షణాలు ఉన్న వారు చిన్నారులను పోలియో చుక్కలకు తీసుకురావద్దని ఆయన విజ్ఞప్తి చేసారు. వాలంటీర్లు పోలియో కార్యక్రమాన్ని చక్కగా పర్యవేక్షణ చేసి ఏ ఒక్కరూ తప్పిపోకుండ చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.ఎల్.భారతీ కుమారి దేవి, పి.ఓ డిటి డా.జె.కృష్ణ మోహన్, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా సమన్వయ అధికారి డా.కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పల్స్ పోలియాను విజయవంతము చేయండి పరవాడ వైద్యాధికారి డాక్టర్ రంజిత్



పరవాడ : మండలంలోని నేటి నుండి రెండోవతేథి వరుకు జరగబోయే పల్స్ పోలియాను అందరూ విజయ వంతము చేయాలనీ శని వారము పరవాడ వైద్యాదికారి డాక్టర్ రంజిత్ ఒక ప్రకటనలో తెలియజేసారు. అనంతరము అయన మాట్లడుతూ 0ు5లోపు పిల్లలు అందరుకూ ఈపల్స్ పోలియా చుక్కలును వేస్తున్నట్లు తెలిపారు.అంగన్వాడిలు, అశవర్కర్లు మరియు పిహెచ్‌సి సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొంటారు అని తెలియజేసారు. 0ు5 లోపు పిల్లలుఅందరూ ఈచుక్కలు మందున్ను వేసికోవాలని అయన కోరారు.

## నీటి పథకం నిర్వహణపై సమావేశం



కొయ్యూరు : కొయ్యూరు మండలంలో జళ జీవన్ మిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం రక్షిత మంచి నీటి పథకం నిర్వహణ, విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ(విడబ్ల్యూఎస్‌సి) బాధ్యతలపై పంచాయతీ సెక్రెటరీలకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, పంప్ అపరేటర్ల, విడబ్ల్యూఎస్‌సి కమిటీ మెంబర్లకి ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ట్రైనింగ్‌లో జళజీవన్ మిషన్ పథకంలో ప్రతి ఇంటికి టాప్ కనెక్షన్ ఇవ్వడమే కాకుండా విడబ్ల్యూఎస్‌సి కమిటీ ద్వారా ప్రతి గ్రామస్థుడికి మంచి నీటి నిర్వహణలో భాగస్వామిని చేయడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ విశ్వతేజ, ఈవోపిఆర్‌డి రామగోవింద్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియోకు 65 కేంద్రాలు

మాకవరపాలెం : మండలంలో పోలియో చుక్కలు వేసేందుకు 65 కేంద్రాలు ఏర్పాటు చేశామని మాకవరపాలెం, బూరుగుపాలెం వైద్యాధికారులు శ్రీవిద్య, పావనలలిత తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 4,404 మంది ఐదేళ్ల లోపు ఉన్న పిల్లలు ఉన్నారన్నారు. వీరందరికీ పూర్తిస్థాయిలో పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా చర్యలు చేపట్టామన్నారు. చుక్కలు వేసేందుకు మండల వ్యాప్తంగా మొత్తం 65 కేంద్రాలను ఏర్పాటు చేసి 250 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఆదివారం చుక్కలు వేయగా మిగిలి ఉన్న పిల్లలకు సోమ, మంగళవారాల్లో కూడా సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారన్నారు.

## వేడుకగా సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారికి శనివారం ప్రాకార సేవ వేడుకగా జరిగింది.ఉదయం 10 గంటలకు శ్రీ స్వామి, అమ్మవార్లను ప్రధాన రాజగోపురం వద్దకు తోడ్కొని వచ్చి,సర్వాంగ సుందరంగా వివిధ సుగంధ భరిత పుష్పాలతో తీర్చిదిద్దిన వెండి తిరుచ్చిపై ఆశీనులు గావించి, భక్తుల గోవింద నామ స్మరణాలు,మేళతాళాల నడుమ శ్రీ స్వామి,అమ్మవార్లను ముమ్మారు ప్రధాన రాజగోపురం చుట్టూ ప్రదర్శన గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ విభాగం ఏఈవో కర్ర. శ్రీనివాస్, సూపరింటెండెంట్ లక్ష్మణస్వామి,దేవస్థానం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 98వ వార్డులో మహాత్మునికి ఘనంగా నివాళులు



సింహాచలం: గాంధీ మహాత్ముని 70 వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ స్థానిక 98 వ వార్డు వైయస్సార్‌సిపి కార్పొరేటర్ అభ్యర్థి ఎర్ర వరాహ నరసింహ .అధ్యక్షుడు కొలుసు ఈశ్వరవు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు ఈసందర్భంగా గాంధీనగర్లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు వారు మాట్లాడుతూ అహింస నినాదాన్ని ముందుకు నడుపుతూ భారతదేశం స్వతంత్రం వచ్చే ఉద్యమం చేసిన గొప్ప నాయకుడు గాంధీజీ అని అన్నారు గాంధీజీ అహింస నినాదాన్ని భారతదేశంలో ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు అనంతరం జవాన్లకు నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు కర్రీ సత్తిబాబు,ట్రస్ట్ బోర్డ్ మెంబెర్ .సిరిపరపు ఆశకుమారి కృష్ణ .నగర కార్యదర్శులు దాసరి కనకరాజు, బొట్టా శ్రీనివాస్ యాదవ్,రచ్చ ఆనంద్ వర్మ.

## పరవాడ మండలంలో గుర్రాల పోటీ

లంకెలపాలెం: గ్రామంలో శ్రీ రాముల వారి తీర్థ మహోత్స సందర్భంగా జిల్లా స్థాయి గుర్రాల పోటీలు జరపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లంకెలపాలెం ఆర్.కె టౌన్ షిప్ క్రికెట్ గ్రౌండ్ లో 79వ వార్డు, 85వ వార్డు వై.య.స్.ఆర్ సి.పి నాయకులు ఆధ్యర్యం లో ఆదివారం మధ్యాహ్నం 2గం నుంచి ఈ పోటీలు జరుగునున్నట్లు ఆర్గనైజర్ సుందరపు శ్రీనివాసరావు (79వ వార్డు వై.సి.పి నాయకులు) శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ పాల్గొంటారని తెలియజేశారు.

## నేడు పల్స్‌పోలియో

భీమునిపట్నం: భీమిలి ప్రాంతంలో నేడు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తాళ్ళవలస మెడికల్ ఆఫీసర్ ఎ.మల్లిఖార్జునరావు చెప్పారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తాళ్ళవలస పరిధిలో 45బూత్ లలో సుమారు 8884 మంది పిల్లలకు,తగరపువలస పరిధిలో 14బూత్ లలో సుమారు 2552 మంది పిల్లలకు,భీమిలి పరిధిలో 15బూత్ లలో 1678మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఇప్పుడే పుట్టిన పిల్లలు నుండి 5 ఏళ్ల లోపు పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం7గంటల నుండి సాయంత్రం వరకు ఆయా బూత్ లలో ఈ పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆయన చెప్పారు.

# ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు సిద్ధం కావాలి

## - జివిఎంసి కమిషనర్ డా.జి. సృజన



విశాఖపట్నం : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహణకుగాను రాష్ట్ర ఎన్నికల కమిషన్ తగు చర్యలు చేపట్టింది. గావున, జివిఎంసికి ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎప్పుడు ఆదేశాలు జారీ చేసినా, దానికి తగు సంసిద్ధతగా ఉండాలని కమిషనర్ డా. జి. సృజన జివిఎంసి అధికారులకు సూచించారు.

ఎన్నికల ప్రక్రియ నిర్వహించే భూత్ స్థాయి నుండి కౌంటింగ్ నిర్వహించే ప్రక్రియ వరకు సిబ్బంది నియామకం, ఎన్నికల నిబందనావళికి అనుగుణంగా ఆయా పోలింగ్ భూత్ లలో మౌళిక సదుపాయాలు ఏర్పాట్లుచేయడం, పోలింగ్ భూత్ లు రిపేర్లు చేపట్టడం, బ్యాలట్ బాక్సు లు సిద్ధం చేసుకోవడం, మెటీరియలు సేకరణ వంటి ముఖ్య పనులను నిర్వహించ డానికి టీములను ఏర్పాటు చేసి వాటిని ఒక్కొక్క ఉన్నతాధికారి పర్యవేక్షణలో నడప వలసిన దిగా కమిషనర్ తగు సూచన లను అదనపు కమిషనర్లకు ఇచ్చారు. జోనల్ స్థాయిలోను, ప్రధాన కార్యాలయంలోను కూడా ఎలెక్షన్ సెల్ ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు కావలిసిన సహాయ సహకా రాలు, ఇతర శాఖల సమన్వ యంతో నిర్వహించా లన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు ఆషా జ్యోతి, రమణి, సన్యాసిరావు, ప్రధాన ఇంజినీరు ఎం. వెంకటేశ్వరరావు, సి.సి.పి. విద్యుల్లత, డి.సి.(రెవెన్యూ) ఎ. రమేష్ కుమార్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, జె.డి.(అమృత్) విజయ భారతి, ఇ.ఓ.ఎ. మంగపతిరావు, ఎఫ్.ఎ. ఎ.ఓ. మల్లికాంబ, ఎ.డి.హెచ్. ఎం. దామోదరరావు, డి.పి.ఓ.లు బి.వి.రమణ, చంద్రిక, అందరు జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మహాత్మునికి గీతం వర్సిటీ నివాళి



విశాఖపట్నం : జాతిపిత మహాత్మగ్రాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శనివారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఆవరణలో గల మహత్మ గాంధీ విగ్రహం వద్ద వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ డైరక్టర్ డాక్టర్ బి.నళిని పుష్ప గుఛ్చాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గం నేటికీ ఎంతో అనుసరణీయమన్నారు. సాధారణ జీవితం గడుపుతూ ఉన్నత ఆలోచనలతో మానవ సమాజం ముందుకు పయనించాలన్నది గాంధీ ఆలోచన అన్నారు. అనంతరం జరిగిన వెబ్ నార్ లో ప్రముఖ గాంధేయవాది డేవిడ్ బరున్ కుమార్ ధామస్ పాల్గొని ప్రసంగిచారు. ప్రకృతి ని సంరక్షించుకుంటూ సాధారణమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోగలిగితే కరోనా వంటి విపత్తులు దరిచేరవని గాంధీమార్గం అనుసరించేవారికి అర్థమవుతుందన్నారు.

కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్తగా 129 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో 41,003 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 129 కేసులు నిర్ధారణ కాగా.. పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక్కరు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 8,87,720కి చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 7,153కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో రాష్ట్రంలో 147 మంది పూర్తిగా కోలుకోగా.. ఇప్పటివరకు రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 8,79,278కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1,289 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ఇప్పటివరకు రాంష్ట్రంలో 1,30,95,962 కరోనా సాంపుల్స్‌ని పరీక్షించినట్లు ఆరోగ్య శాఖ బులెటిన్‌లో వెల్లడించింది.

# ధర్మపరిరక్షణ శంఖారావం





మొదటి పేజీ తరువాయి

భిన్నంగా మారుతోంది. సూర్యుడి వెలుగులకు మబ్బులు అడ్డుపడినట్లు మనవైన ఆలయాల వైభవం మసకబారేలాచేసేందుకు కుయుక్తులు పన్నుతూ కొన్ని అవాంఛనీయ శక్తులు అమానుష చర్యలకు దిగజారుతున్నాయి. హైందవ ధర్మానికి పెట్టనికోటగా నిలబడుతున్న ఆలయాలను విచ్ఛిన్నం చేసి తద్వారా మన సమాజాన్ని, అంతిమంగా దేశాన్ని విష సంస్కృతికి నిలయంగా మార్చేందుకు కొందరు విపరీత చర్యలకు తెగబడుతున్నారు. హిందువులు అచేతనులు కారు. మనది శ్రీరాముడి మార్గం. ఆయన ఆచరించిన ధర్మవీరత్వం మనకు శిరోధార్యం. కుయుక్తులు, దుర్మార్గాలు మనకు చేతకాని పని. అలుపెరుగని వీరులుగా, వెనుదిరగని ధీరులుగా మనదైన ధర్మమార్గం మనకుంది. అందుకనే హైందవ ధర్మపరిరక్షణ మహాయజ్ఞంలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించేందుకు 'దేవాలయ ధర్మపరిరక్షణ సమితి' నడుం బిగించింది.

ఈ క్రమంలో జగద్గురువులైన శ్రీ శృంగేరీ శారదాపీఠం జగద్గురువులు, శ్రీ కంచి కామకోటి



పీఠాధిపతులు సహా ధర్మాచార్యులంతా 'సమితి'కి తమ ఆశీర్వాదాలు అందించారు. వారందరి ఆశీస్సులే శ్రీరామరక్షగా 'సమితి' దేవాలయ ధర్మ పరిరక్షణ కోసం ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఉద్యమస్థాయిలో కార్యాచరణకు శ్రీకారం చుట్టింది.

ఆలయాల్ని కాపాడుకోవటమంటే కేవలం విగ్రహాల్ని కాపాడుకోవటం మాత్రమే కాదు. ఆ ప్రాంగణాల్ని అందంగా అలంకరించు కోవటం అంతకన్నా కాదు. ఆలయాలు ప్రాతిపదికగా వెలుగొందుతున్న ధర్మాన్ని పరిరక్షించుకోవటమే ఆలయ ధర్మపరిరక్షణ అవుతుంది. అందుకే దేవాలయ ధర్మ పరిరక్షణ సమితి ఆలయానికి సంబంధించిన అన్ని వ్యవస్థలను కాపాడుకునేందుకు, అందుకు సంబంధించిన చైతన్యాన్ని సమాజంలో తీసుకువచ్చేందుకు ప్రయత్నం ప్రారంభించింది. పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారు కూడా 'సమితి' చేస్తున్న ధార్మిక పరిరక్షణ మహోద్యమానికి అన్నివిధాలుగా తమ ఆశీస్సులు ఉంటాయని ప్రకటించారు.

శ్రీ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 'సమితి' తెలంగాణ, ఆంధప్రదేశ్ రాష్ట్రాల్లో జనవరి నెలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. శ్రీ విద్యాశంకర స్వామివారితో కలిసి ధర్మపరిరక్షణ యాత్రను సాగిస్తోంది.

దేవాలయాలపై జరుగుతున్న దాడులు, ప్రభుత్వ నిర్లిప్తత, ధార్మిక పరిషత్ ఏర్పాటులో అలసత్వం, అన్యమత ప్రచారం, మత మార్పిడులు, దేవాదాయ ఆస్తుల పరిరక్షణ, అర్చకులు, వేదపండి తులపై జరుగుతున్న దాడులు ఆలయ శాఖలో అవినీతి తదితర అంశాలపై ధార్మికోద్యమాన్ని నిర్వహిస్తున్నట్టు సంస్థ ప్రకటించింది.

ఉభయ రాష్ట్రాల్లో నిర్వహించబోయే ధర్మ జాగరణ యాత్ర వివరాలను ప్రకటించారు. జనవరి 30న విశాఖపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ విద్యాశంకరభారతీ స్వామి వారు తొలిగా విశాఖపట్నంలోని సింహాచలం శ్రీవరాహ లక్ష్మీ నరింహస్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తాము నిర్వహించదలచిన హైందవ ధర్మ పరిరక్షణ జైత్రయాత్రకు జగదంబ ఆశీస్సులు అందుకున్నారు. అక్కడ నుంచి సీతమ్మధారలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి చేరుకుని అక్కడి దేవతా మూర్తులను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం నిర్వహించిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో స్వామి మాట్లాడుతూ దేవాలయాల మీద జరుగుతున్న దాడుల్ని తీవ్రంగా ఖండించారు. ఆలయాల మీద జరిగే దాడులు కుట్రపూరితంగా స్వార్థబుద్ధితో చేస్తున్న దాడులుగా అభివర్ణించారు. దోషుల్ని సత్వరమే గుర్తించి తగినవిధంగా శిక్షించాలని ప్రభుత్వానికి సూచించారు.

**ఇదే సమావేశంలో 'సమితి' తన డిమాండ్లను కూడా ప్రకటించింది. అవి...**

1. ఆలయాల పరిరక్షణ విషయంలో ఉమ్మడి ఆంధప్రదేశ్ శాసనసభ ఆమోదించిన 'ధార్మిక పరిషత్'ను సత్వరమే ప్రకటించాలి. హిందూ పీఠాలకు చెందిన సనాతన పీఠాల ధర్మాచార్యులతో ఇది ఏర్పాటుకావాలి. అత్యంత అవసరమైన అంశంగా ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని తక్షణమే కార్యాచరణ ప్రణాళిక ప్రకటించి, అమలు చెయ్యాలి.

2. ఆలయాల్లో అన్యమతస్తులు ప్రచారం చెయ్యటాన్ని పూర్తిగా నిషేధించాలి. ఇతర మతాలకు సంబంధించిన నినాదాలు చెయ్యటం, పోస్టర్లు అతికించటం సహా అధునాతన సాంకేతిక విధానాలు ఉపయోగించే చేసే ఏవిధమైన ప్రచారానికి అనుమతించకూడదు. అటు వంటి ప్రచారం చేసే వ్యక్తులపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలి.

3. ఆలయాల్లో నిర్వహించే దుకాణాలు సహా అన్ని రకాలైన వ్యాపార సంస్థలను అన్యమతస్తులకు కేటాయించకూడదు. ఇవన్నీ పూర్తిగా హిందువులకే కేటాయించాలి.

4. ఆలయాల్లో అన్యమతస్తులు ఏవిధంగానూ, ఏ రూపంలోనూ ప్రవేశించకుండా కఠిన నిబంధనలు రూపొందించి సత్వరమే అమలు చేయాలి. 5. ఆలయాల మీద జరుగుతున్న వరుస దాడుల నేపథ్యంలో ఆలయాలకు ప్రభుత్వం మరింత భద్రత కల్పిం చాలి. అధునాతన సాంకేతిక విధానాలను ఉపయోగించి నిఘా వ్యవస్థ ఏర్పాటుచెయ్యాలి. ఈ చర్యలన్నీ శాశ్వత ప్రాతిపదికన చెయ్యాలి. ఆలయాల,నిఘా భద్రత పర్యవేక్షణకు అనుభవం గల ఐపీఎస్ అధికారిని నియమించాలి.

6. ఆలయాల మీద జరిగిన దాడులకు సంబంధి న్యాయ స్థానాల్లో నడుస్తున్న కేసులను సత్వరమే పరిష్కరించి, దోషులను తీవ్రంగా శిక్షించాలి. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు కాకుండా కఠిన చట్టాలు రూపొందించి అమలు చెయ్యాలి. 'దిశ' చట్టం తరహాలో ఆలయాల పరిరక్షణకు సరికొత్త చట్టాన్ని కఠినమైన నిబంధనలతో రూపొందించి తక్షణమే అమల్లోకి తీసుకురావాలి.

7. ఆలయాల్లో నిఘా, భద్రతలకు సంబంధించి రాష్ట్ర వ్యాపితంగా ప్రత్యేకవ్యవస్థను రూపొందించాలి. ఈ మొత్తం వ్యవస్థను పర్యవేక్షించేందుకు ఐ.పి.ఎస్ స్థాయి అధికారి విస్తృత అధికారాలు ఇచ్చి నియమించాలి.

8. దేవాలయాలకు సంబంధించిన మాన్యాలు, ఇతర ఆస్తుల వివరాలతో కూడిన కేంద్రీకృత వ్యవస్థను తయారు చెయ్యాలి. ఆలయాల ఆస్తుల పరిరక్షణ కూడా ఇందులో భాగం కావాలి. రాష్ట్ర వ్యాపితంగా ఉన్న దేవాలయాలకు చెందిన స్థిర, చర ఆస్తుల వివరాలు, ఇతర బంగారు వెండి ఆభరణాలు తదితర పూర్తి ఆస్తుల వివరాలతో ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చెయ్యాలి.

9. దేవాలయాల మాన్యాలు ఎక్కడెక్కడ ఆక్రమణకు గురయ్యాయో గుర్తించి వాటిని వెంటనే స్వాధీనపరచుకోవాలి.

10. ప్రతి దేవాలయానికి సంబంధించిన మాన్యాలు, ఇతర ఆస్తుల వివరాలు లెక్కతేల్చి, వాటి పరిరక్షణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించాలి.

11. ఆలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయాలకు సంబంధించిన ఖర్చులకే వినియోగించాలి.

సమితి చేస్తున్న ఈ డిమాండ్లు ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించినవని, రాష్ట్ర ప్రభుత్వాలు దేవాలయాల పరిరక్షణకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని 'సమితి' అధ్యక్షులు, దర్శనమ్ ఆధ్యాత్మిక మాసపత్రిక వ్యవస్థాపక సంపాదకులు మరుమాముల వెంకటరమణశర్మ తెలిపారు. తమ ఉద్యమాన్ని మరింతగా విస్తరిస్తూ జనవరి 30, 31 తేదీల్లో సింహాచలం, రామతీర్థం ప్రాంతాల్లో కూడా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తమకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించిన విశాఖపట్నం సీతమ్మ ధార శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవస్థానంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో దేవాలయ ధర్మపరిరక్షణ సమితి ఆంధప్రదేశ్ ప్రతినిధి డాక్టర్



కప్పగంతురామకృష్ణ, కంచికామకోటి పీఠం ఆస్థాన పండితులు చింతపల్లి సుబ్రహ్మణ్యశర్మ, సమితి ప్రధాన కార్యదర్శి మద్దికుంట శ్రీకాంత శర్మ, సంయుక్త కార్యదర్శి దర్శనపు శ్రీనివాస్, ధార్మికవేత్త కురిచేటి రామచంద్రమూర్తి, మీడియా సమన్వయకర్త ఎంపీ రాజశేఖర్, వేదపండితులు మాధవశర్మ పాల్గొన్నారు.







VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com